



# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 246 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 9 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 246 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 9 WEDNESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## లావోస్ పర్యటనకు ప్రధాని మోదీ



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీరెండు రోజుల పాటు లావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబర్ 10, 11 తేదీల్లో ఆయన లావోస్‌లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈసందర్భంగా మోదీ 21వ ఆసియాన్-ఇండియాసమ్మిట్, 19వ ఈస్ట్ ఏషియా సదస్సులో పాల్గోనున్నారని పేర్కొంది. ప్రస్తుతం ఆసియాన్-ఇండియాకు లావోస్ అధ్యక్షత వహిస్తోంది. ఈ సమావేశాల్లో భారత్ వివిధ దేశాలతో భాగస్వామ్య ప్రాంతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలపై చర్చించే అవకాశముందని మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా మోదీ ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక విషయాలకు సంబంధించిన సమావేశాల్లోనూ పాల్గోనున్నారని సమాచారం. "భారతదేశంలో యాక్ట్ ఈస్ట్ పాలసీ వచ్చి దశాబ్దకాలం అవుతోంది. ఈ పాలసీ ఇండో-పసిఫిక్ అభివృద్ధికి కీలక స్తంభం వంటిది" అని విదేశాంగ శాఖ పేర్కొంది. కాగా రష్యా- ఉక్రెయిన్ యుద్ధం వేళ ప్రధాని నరేంద్రమోదీ ఇరుదేశాలను సందర్శించి.. యుద్ధం ముగింపు విషయంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన ఇటలీ, అమెరికాలోనూ పర్యటించారు. ప్రస్తుతం మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత పర్యటనలో ఉన్నారు. ఇందులోభాగంగా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీతో విస్తృతస్థాయిలో సమాలోచనలు జరిపారు.



## జాతీయ రహదారులపై మెరుగైన సౌకర్యాలు..
## కొత్త పాలసీని ప్రారంభించిన గడ్కరీ

దిల్లీ: జాతీయ రహదారుల వెంబడి మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. హైవేలపై ప్రయాణించే వారికి స్వచ్ఛమైన టాయిలెట్లు, బేబీ కేర్ రూమ్స్ వంటి సౌకర్యాలు లభించనున్నాయి. దీనికోసం ఉద్దేశించిన హంసఫర్ పాలసీని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం ప్రారంభించారు. ఈ పాలసీ ప్రకారం పెట్రోల్ పంపుల వద్ద టాయిలెట్లతో పాటు వీల్‌ఛైర్లు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, పార్కింగ్, డార్మిటరీ, ఫుడ్ కోర్టు, ఏటీఎం, వాహనాల రిపేరింగ్ షాప్, ఫార్మసీ వంటివి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయం టూ ఆ మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ విధానం వల్ల జాతీ య రహదారులపై ప్రయాణికులకు మెరుగైన, ఆనందదాయకమైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు కొత్తగా ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని చెప్పారు. తద్వారా ఆయా సౌకర్యాలు అందించే వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు రానున్న రోజుల్లో మెరుగైన సేవలకు హంసఫర్ అనేది పర్యాయపదంగా మారనుందని చెప్పారు. ప్రయాణికులతో పాటు డ్రైవర్లకూ జాతీయ రహదారుల వెంబడి సేవలు లభిస్తాయన్నారు.

## నల్లారికి కీలక పదవి కోసం చంద్రబాబు సిఫార్సు..!



అమరావతి: ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒక సమయంలో నువ్వా నేనా అన్నట్లుగా చిత్తూరు జిల్లాలో రాజకీయం చేసిన చంద్రబాబు - నల్లారి ఇప్పుడు ఒకటయ్యారు. తాజా ఎన్నికల్లో నల్లారి సోదరులు పోటీ చేసారు. కిషోర్ ఎమ్మెల్యేగా గెలవగా..కిరణ్ ఎంపీగా ఓడారు. కిరణ్ కోసం చంద్రబాబు ప్రచారం చేసారు. ఇప్పుడు అదే నల్లారి కిరణ్ కు కీలక పదవి కోసం చంద్రబాబు సిఫార్సు చేస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ లో ఉంటూ సీఎం అయిన కిరణ్..రాష్ట్ర విభజనను తాను చివరి బంతితో ఆపుతానంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్ర విభజనతో సీఎం పదవితో పాటుగా కాంగ్రెస్ కు రాజీనామా చేసారు. ఆ తరువాత కొత్త పార్టీ పెట్టి విఫలమయ్యారు. తిరిగి కాంగ్రెస్ లో చేరినా వెంటనే దూరమయ్యారు. చివరకు బీజేపీలో చేరిన కిరణ్ తాజా ఎన్నికల్లో రాజంపేట నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇక, ఇప్పుడు కిరణ్ కీలక పదవి కోరుకుంటున్నారు. ఏపీ నుంచి మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యాయి. అందులో భాగంగా టీడీపీకి రెండు, జనసేనకు ఒకటి దక్కుతుందనే వాదన ఉంది .అయితే, తాజాగా చంద్రబాబుతో కిరణ్ భేటీ అయ్యారు. మూడు రాజ్యసభ స్థానాల్లో క్రిష్ణయ్య బీజేపీలో చేరే అవకాశం ఉండటంతో..ఆయన సీటు బీజేపీకి కేటాయించాలని కోరినట్లు తెలుస్తోంది. మూడు పార్టీలకు మూడు స్థానాలు దక్కేలా చర్చలు చేసినట్లు సమాచారం. అదే సమయంలో బీజేపీ నుంచి కిరణ్ ఆ స్థానంలో రాజ్యసభకు వెళ్లాలనే ఆలోచనతో ఉన్నారని చెబుతున్నారు. ఇదే అంశం పైన చంద్రబాబుతో చర్చించారు. వచ్చే వారం మూడు రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. మాజీ సీఎంగా పని చేసిన కిరణ్..ఇప్పుడు బీజేపీ జాతీయ కార్యవర్గంలో ఉన్నారు. ఏపీ నుంచి ప్రస్తుతం బీజేపీకి ఎవరూ రాజ్యసభ సభ్యులు లేరు. టీడీపీ, జనసేన నుంచి గల్లా జయదేవ్, నాగబాబు పేర్లు ఖాయమనే ప్రచారం సాగుతోంది. దీంతో, రాయలసీమ నుంచి రెడ్డి సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు ఇవ్వాలంటే తనకు అవకాశం ఇవ్వాలని కిరణ్ కోరుతున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రివర్గంలోనూ రాయలసీమకు ప్రాధాన్యత దక్కలేదు. దీంతో..చంద్రబాబు సైతం హామీ ఇచ్చారని పార్టీలో చర్చ జరుగుతోంది. అయితే సామాజిక సమీకరణాలు కీలకంగా మారుతున్న వేళ.. మూడు రాజ్యసభ స్థానాల ఖరారులో చివరికి ఎవరికి అవకాశం దక్కుతుందనేది తేలాల్సి ఉంది.

## హరియాణా సీఎం.. 'నాయబ్' వైపే భాజపా మొగ్గు..!



న్యూఢిల్లీ : హరియాణా లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. ఎన్నికల ఫలితాల్లో భాజపా దూసుకెళ్తోంది. ఇప్పటికే మ్యాజిక్ ఫిగర్‌ను దాటేసిన కాషాయ పార్టీ. ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై కసరత్తు మెదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ సారి కూడా నాయబ్ సింగ్ సైనీనే హరియాణా సీఎంగా కొనసాగనున్నట్లు సమాచారం. ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. హరియాణాలో 90 అసెంబ్లీ స్థానాలుండగా.. ఇప్పటి వరకు జరిగిన లెక్కింపుల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటేసింది. 49 చోట్ల కాషాయ పార్టీ విజయం సాధించగా.. 36 స్థానాలను మాత్రమే కాంగ్రెస్ గెలుచు కుంది. సీఎం నాయబ్ సింగ్ నేతృత్వంలో హరియాణాలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు భాజపా సిద్ధమైంది. రాష్ట్రంలో విజయం సాధించి నందుకు ప్రధాని మోదీ.. నాయబ్‌కు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా.. మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌కు సైనీ అత్యంత సన్నిహితుడు. ఓబీసీ వర్గానికి చెందిన సైనీ 1996లో భాజపాలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. పార్టీలో పలు పదవులు చేపట్టారు. 2014లో నారాయణ్‌గఢ్ నుంచి ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2016లో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబరులో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అనంతరం సీఎంగా పగ్గాలు స్వీకరించారు.

## శ్రీనివాసుని గరుడ సేవ.. భక్తజనంతో కిక్కిరిసిన తిరుమల గిరులు



తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి గరుడ వాహన సేవ నేపథ్యంలో తిరుమల గిరులు భక్తులతో కిక్కిరిశాయి. గరుడ వాహన సేవను వీక్షించేందుకు భక్త జనం భారీగా తరలివస్తున్నారు. మాడ వీధుల్లోని 231 గ్యాలరీలు నిండిపోయాయి. దీంతో శిలా తోరణం కూడలి నుంచి క్యూలైన్‌లోకి ప్రవేశించాలని తితిదే అధికారులు కోరుతున్నారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ, పాలు పంపిణీ చేస్తున్నారు. భక్తజనం గోవింద నామస్మరణలతో తిరుమల గిరులు మారుమోగుతున్నాయి. గరుడోత్సవంలో భాగంగా సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు శ్రీమలయప్పస్వామి మాడవీధుల్లో విహరించనున్నారు. సుమారు 3.5 లక్షల మంది భక్తులు వాహన సేవను తిలకించేందుకు ఆస్కారం ఉంది. గ్యాలరీల్లో సుమారు రెండు లక్షల మంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. మరోవైపు, గరుడ వాహన సేవకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తితిదే విస్తృత ఏర్పాట్లు చేసింది. గరుడ సేవకు 400లకు పైగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసిన అధికారులు.. 3వేల ట్రిప్పులు నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.

## జమ్మూకశ్మీర్‌లో మ్యాజిక్ ఫిగర్ దాటిన ఎన్సీ-కాంగ్రెస్ కూటమి



న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్ లో అధికార పీఠం నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమికి సొంతమైంది. తాజాగా వెలువడిన ఫలితాల్లో ఎన్సీ కూటమి మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ఆ పార్టీ ప్రస్తుతం 41 స్థానాల్లో విజయం సాధించగా.. మరోచోట ఆధిక్యంలో ఉంది. అలాగే కాంగ్రెస్ ఆరు సీట్లు దక్కించుకుంది. ఆ కూటమి భాగస్వామి పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని సొంతం చేసుకుంది. దాంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 48 సీట్లు ఆ కూటమికి దక్కినట్లయింది. ఇక భాజపా 27 స్థానాల్లో గెలుపొందగా.. రెండు స్థానాల్లో ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలున్నాయి. 2014లో జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 87 సీట్లలో భాజపా 25 స్థానాలు సాధించింది. పీడీపీతో పొత్తు పెట్టుకొని ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. నియోజకవర్గాల పునర్విభజనతో ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లో సీట్లు 90కి పెరిగాయి. అయితే గవర్నర్ కోటాలో ఐదు నామినేటడ్ సీట్లు ఉన్నాయి. దీంతో మ్యాజిక్ ఫిగర్ 48గా ఉంది. 2019లో ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలు(జమ్మూకశ్మీర్, లద్దాఖ్)గా కేంద్రం విభజించింది. ఈ నేపథ్యంలో జరిగిన తొలి ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ రాణించింది. అక్కడి మరో ప్రాంతీయ పార్టీ పీడీపీ మూడు స్థానాలు దక్కించుకుంది. ఇండియా కూటమిలో భాగమైన ఆప్.. ఇక్కడ తొలిసారి పోటీ పడి, ఖాతా తెరిచింది. స్వతంత్రులు ఏడు స్థానాలు దక్కించుకున్నారు. ఈ విజయంతో సంతోషంలో ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు ఒమర్ అబ్దుల్లా నే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతారని తెలిపారు. 'పదేళ్ల తర్వాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. ఆగస్టు 5 నాటి నిర్ణయాన్ని (2019లో ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ) తాము అంగీకరించడం లేదని స్పష్టంగా చెప్పారు. ఒమర్ అబ్దుల్లానే తదుపరి ముఖ్యమంత్రిగా ఉంటారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుంది" అని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు.

## 'పట్టు' పట్టిన వినేశ్ ఫొగాట్..
### హరియాణా ఎన్నికల్లో విజయం



న్యూఢిల్లీ : కుస్తీ యోధురాలు, కాంగ్రెస్ నాయకురాలు వినేశ్ ఫొగాట్ హరియాణా ఎన్నికల్లో విజయం సాధించారు. జులానా నియోజకవర్గం నుంచి గెలుపొందారు. పారిస్ ఒలింపిక్స్ వేదికగా తృటిలో పతకాన్ని చేజార్చుకున్న ఆమె.. ఎన్నికల సమరంలో మాత్రం ఓటమిని దరి చేరనివ్వలేదు. ఈ స్థానంలో బరిలో నిలిచిన భాజపా అభ్యర్థి యోగేశ్ కుమార్, ఆప్ అభ్యర్థి కవితా రాణి ఆమె చేతిలో పరాజయం పాలయ్యారు. వినేశ్ విజయంపై రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ పోస్టు పెట్టారు. "విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు. ఇది జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు. అలాగే ఏదో మూడు నాలుగు స్థానాలు, పార్టీల మధ్య పోరు అసలే కాదు. ఈ పోరు బలమైన అణచివేత శక్తుల మధ్య జరిగింది. అందులో వినేశ్ గెలిచింది" అని ఆమె ఫొ టోను షేర్ చేశారు. తన సమీప భాజపా ప్రత్యర్థిపై ఆరువేల ఓట్ల తేడాతో ఆమె గెలుపొందారు. అక్టోబర్ 5న హరియాణాలో ఎన్నికలు జరగ్గా.. మంగళవారం ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ రాష్ట్రంలో భాజపా మూడోసారి అధికారాన్ని చేపట్టే దిశగా పయని స్తోంది. తొలుత కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించినా.. తర్వాత కమలం దాటికి నిలవలేక రెండో స్థానానికి పరిమితమైంది. ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురైన సంగతి తెలిసిందే. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఖాళీ చేతులతో ఆమె స్వదేశానికి చేరుకోవాల్సి వచ్చింది. ఆ పరిణామం యావత్ భారతావనిని బాధించింది. అనంతరం భవిష్యత్ కార్యాచరణ నను ప్రకటించిన ఆమె కాంగ్రెస్‌లో చేరి రాజకీయ ప్రయాణాన్ని ఆరంభించింది.

## బాలికపై అఘాయిత్యం అమానుషం: పవన్ కల్యాణ్



పిఠాపురం: పిఠాపురం పట్టణానికి చెందిన మైనర్ బాలికపై మాధవపురం డంపింగ్ యార్డు దగ్గర జరిగిన అఘాయిత్యం గురించి తెలిసి చాలా బాధ కలిగిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఆ సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చిందని, లేదంటే నిందితుడుఇ తప్పించుకోవడానికి ఆస్కారం కలిగేదని అన్నారు. ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు." ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించాను. ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు సహాయసహకారాలు అందచేస్తాము. ముద్దాయికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాము. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక జనసేన నాయకులను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, సహాయం అందించాలని ఆదేశించాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఎన్నికలను లైట్‌గా తీసుకోవద్దు : హరియాణా ఫలితాల వేళ కేజ్రీవాల్ వ్యాఖ్య



దిల్లీ: హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఒంటరిగా బరిలోకి దిగి చతికిల బడింది. ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల్లో అతివిశ్వా సం పనికి రాదని వ్యాఖ్యానించారు."ఎన్నికలు సమీపిస్తున్నాయి. వాటిని మనం తేలిగ్గా తీసుకో కూడదు. ఎప్పుడూ అతివిశ్వాసంతో ఉండకూడదనేది ఈ ఎన్నికలు నేర్పిన పాఠం. ప్రతి ఎన్నిక, ప్రతి స్థానం కఠినమైనదే. విజయం కోసం కష్టపడిపనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు" అని పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వంత రాష్ట్రం హరియాణాలో ఆప్ ఖాతా తెరవలేదు. హరియాణాలో భాజపా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పయనిస్తోంది. ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్.. ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలడం భాజపాకు లాభించిందనే చెప్పొచ్చు. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని అంచనా వేసిన హస్తం పార్టీ ఆశలు తలకిందులయ్యాయి. చివరకు ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తారుమారయ్యాయి. ఇక త్వరలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఫలితాలతో ఆప్ అప్రమత్తంగా వ్యవహరించనుంది.

## ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు ...: తెదేపా నేత పట్టాభి



అమరావతి: వరద బాధితులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం చంద్రబాబు పరిహారం అందించారని తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఐదారు రెట్లు అదనంగా ప్రయోజనం కల్పించామని చెప్పారు. పరిహారం పంపిణీపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయ ంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టాభి మాట్లా డారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు వస్తే బాధితు లకు గరిష్ఠంగా రూ.4వేల పరిహారం మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంలో నీటమునిగిన ఇళ్లకు రూ.25వేల సాయం అందించారని చెప్పారు. వరద బాధితులకు ఎంత ఖర్చయిందో చెబుతున్నామన్నా రు. ఏమీ దాచుకోమని.. చివరి వరకు దేనికి ఎంత ఖర్చుచేశామో స్పష్టంగా వెల్లడిస్తామని చెప్పారు.' 'సచివాలయ భవనాలకు రంగుల కోసం గతంలో జగన్ ప్రభుత్వం రూ.3వేల కోట్లు తగలేసింది. సర్వేరాళ్లపై జగన్ బొమ్మకు రూ.700 కోట్లు, రుషికొండ ప్యాలెస్ పేరుతో రూ.600 కోట్లు, సాక్షిలో ప్రకటనలకు రూ.500 కోట్లు ఖర్చు చేశారు. ఎగ్ పఫ్‌లకే రూ.మూ దున్నర కోట్లు మింగేశారు. ఇలా రంగులు, ప్రచార పిచ్చికి రూ.4,800 కోట్లు తగలేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్ ఏనాడైనా పరామర్శించారా? వరద బాధితులకు రూ.కోటి ఇస్తానని సెప్టెంబర్ 4న ప్రకటిం చారు.. ఇప్పటి వరకూ దిక్కులేదు." అని పట్టాభి వ్యాఖ్యానించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ప్రాణులు నేర్పే పాఠాలు

ప్రపంచమంతా పచ్చగా ఉందని, తెల్లనివన్నీ పాలని, నల్లనివన్నీ నీళ్లని అనుకుంటే పొరపాటే! రంగు రంగుల లోకంలోనే రకరకాల రాకాసి జంతు ప్రవృత్తులు ఉంటాయి.జంతుతతి నుంచి మనిషి వేరుపడి సహస్రాబ్దాలు గడచిపోయాయి. అయినా, మనుషుల్లోని జంతుప్రవృత్తి పూర్తిగా తొలగిపోలేదు. కొన్ని సందర్భాల్లో జంతువుల కంటే క్రూరంగా, దారుణంగా ప్రవర్తించే మనుషుల ఉదంతాలు వార్తలకెక్కుతుండటం మనకు తెలియనిదేమీ కాదు.ఆకుపచ్చని పచ్చికబయళ్లలో సుతిమెత్తని పచ్చిక మాత్రమే కాదు, విషపూరితమైన పసరిక పాములు కూడా ఉంటాయి. దట్టమైన అడవుల్లో పచ్చని చెట్లూ చేమలు, రంగు రంగుల పువ్వులూ పిట్టలూ పిచుకలూ, జంతువులూ మాత్రమే కాదు, ఏమరుపాటుగా దొరికితే మనుషులను పలారం చేసే క్రూరమృగాలు ఉంటాయి.కసిగా కాటు వేసే కాలసర్పాలు ఉంటాయి. కీకారణ్యాల్లో పొంచి ఉండే ప్రమాదాలన్నీ జనారణ్యంలోనూ ఉంటాయి. జనారణ్యంలో అడుగడుగునా తారసపడే చాలా మంది మనుషుల్లో జంతులక్షణాలు కనిపిస్తాయి. మనుషుల్లోని మేకపోతు గాంభీర్యాలు, గోడమీది పిల్లి వాలకాలు, గుంటనక్క తెలివితేటలు అపరిచితమైనవేమీ కాదు.మనుషుల్లోని జంతులక్షణాలను గుర్తించడం వల్లనే విష్ణుశర్మ 'పంచతంత్రం' రాశాడు. జంతు పాత్రల ద్వారా మనుషుల స్వభావాలను తేటతెల్లం చేస్తూ కథలు చెప్పాడు. 'పంచతంత్రం' కథలు చిన్నపిల్లలకు కూడా తేలికగా అర్థమవుతాయి. ఆ తర్వాత చాలాకాలానికి జార్జ్ ఆర్వెల్ 'యానిమల్ ఫామ్' రాశాడు.ఇది కూడా దాదాపు 'పంచతంత్రం'లాంటి ప్రయోగమే! 'పంచతంత్రం' నాటికి, 'యానిమల్ ఫామ్' నాటికి సమాజం చాలా మారింది. 'యానిమల్ ఫామ్'లో దోపిడీ సమాజంలో నలిగిపోతున్న మనుషుల పరిస్థితిని, శ్రమదోపిడీలో నలిగిపోయేవారి స్వేచ్ఛాభిలాషను, వారి స్వేచ్ఛకు తూట్లు పొడిచే శక్తుల కుతంత్రాలను జంతుపాత్రల ద్వారా ఆర్వెల్ చెప్పాడు.జంతువులను పాత్రలుగా చేసుకుని కథలు చెప్పడం 'పంచతంత్రం'తోనే మొదలు కాలేదు.'పంచతంత్రం' దాదాపుగా క్రీస్తుశకం ఐదో శతాబ్ది నాటిది. అంతకు దాదాపు వెయ్యేళ్ల ముందే– క్రీస్తుపూర్వం ఆరో శతాబ్దికి చెందిన గ్రీకు బానిస ఈసప్ ఇలాంటి కథలనే ఎన్నో చెప్పాడు. ప్రాచీన రోమన్ సాహిత్యం లోని 'ఫెడ్రస్ కథలు', గ్రీకు సాహిత్యంలోని బాబ్రియస్ కథలు ఇలాంటివే!ఫ్రెంచ్ సాహిత్యంలోని 'లా ఫోంటేన్ ఫేబుల్స్' కూడా ఇలాంటివే!'లా ఫోంటేన్ ఫేబుల్స్' రచయిత జీన్ డి లా ఫోంటేన్ ప్రాచ్య, పాశ్చాత్య దేశాల్లో ప్రచారంలో ఉన్న జంతువుల పాత్రలు ప్రధానంగా ఉన్న కథలను సేకరించి, పదిహేడో శతాబ్దిలో ఈ కథల పుస్తకాలను పన్నెండు భాగాలుగా వెలువరించాడు.జంతు వులను ప్రధాన పాత్రలుగా చేసుకున్న ఈసప్ కథలు, పంచతంత్ర కథలు అనేక ప్రపంచ భాషల్లోకి అనువాదం పొందాయి. ఇవి ఈనాటికీ తాజాగానే ఉన్నాయి. ఇప్పటి సమాజంలో సంచ రిస్తున్న మనుషుల స్వభావాలు పంచతంత్ర కథల్లోనూ, ఈసప్ కథల్లోనూ కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. మనుషుల స్వభావాలను జంతువులకు ఆపాదించి చెప్పడం సమస్త భాషల సాహిత్యంలోనూ ఒక పురాతన కళాత్మక పద్ధతి.ఓపిక ఉన్న రచయితలు కథలు చెప్పారు. అనుభవం ఉన్నవాళ్లు సామెతలను సృష్టించారు. మన పురాణాల్లోనూ జంతువులు, పక్షులు పాత్రలుగా ఉన్న పిట్ట కథలు కనిపిస్తాయి. బైబిల్‌లోనూ జంతువుల గురించిన సామెతలు ఉన్నాయి. 'సోమరీ! చీమల యొద్దకు వెళ్లుము. వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము.వాటికి న్యాయాధిపతి లేకున్నను, పై విచారణకర్త లేకున్నను, అధిపతి లేకున్నను అవి వేసవి కాలమందు ఆహారము సిద్ధపరచుకొనును. కోత కాలమందు ధాన్యము కూర్చుకొనును'– ఇది బైబిల్ సామెతల గ్రంథంలోనిది. చీమను చూసి కష్టపడటం నేర్చుకోవాలని సోమరులకు చేసే హెచ్చరిక ఇది.ప్రాచీన సాహిత్యంలో జంతుపాత్రలు ఉన్న కథలు, జంతువులపై ప్రాచుర్యంలో ఉన్న సామెతలు మానవ స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. యుక్తాయుక్త విచక్షణ జ్ఞానాన్ని పెంపొందిస్తాయి. ప్రవర్తన లోపాలను ఎత్తిచూపి, సుతిమెత్తని హెచ్చరికలు చేస్తాయి. వీటిని పూర్తిగా ఆకళింపు చేసుకుంటే చాలు, మనుషులు మనుషుల్లా తయారవడం కష్టమేమీ కాదు. వీటిని పిట్ట కథల్లా కొట్టిపారేసే అతితెలివిపరులు జంతువుల కంటే హీనంగా మిగులుతారు. కానికాలం దాపురించినప్పుడు దిక్కుతోచని గడ్డు పరిస్థితుల్లో చిక్కుకుని, నానా అవస్థలు పడతారు.మహాభారతంలోని 'కాకి హంస'ల కథ ఒక చిన్న ఉదాహ ఓరణగా చెప్పుకోవచ్చు. ఒక రాజ్యంలో ధనికుడైన వర్తకుడు ఉండేవాడు. ప్రతిరోజూ ఒక కాకి అతడి పెరటి గోడ మీద వాలేది. వర్తకుడి పిల్లలు దానికి తమ ఎంగిళ్లు పెట్టేవారు. ఎంగిళ్లు తిన్న కాకి వారికి బాగా మాలిమి అయి ంది. ఎంగిళ్లు తిని తెగబలిసిన కాకి ఒకనాడు ఏకంగా హం సలతో పందేనికి తెగబడి, భంగపడింది.ఈ కథను కురుక్షేత్ర ంలో శల్యుడు కర్ణుడికి చెప్పాడు. కర్ణుడికి కథలోని నీతి తలకెక్కలేదు. ఫలితం ఏమైందో మనకు తెలిసిందే! కొందరు ఇప్పటికీ ఎంగిళ్లు తిని బలిసిన కాకుల్లాగే ఎగిరెగిరి పడుతు ంటారు. ఇలాంటి స్వభావం ఉన్నవాళ్లు రాజకీయ రంగంలోను, సాహితీ సాంస్కృతిక రంగాల్లోను, వివిధ రకాల వృత్తి ఉద్యోగాల్లోనూ ఉంటారు.ఎవరో పెట్టే ఎంగిలి మెతు కులు తిని బలిసి, విర్రవీగినంత కాలం కాకికి తన బలహీనత ఏ మిటో ఎరుక పడనట్లే, ఇలాంటి స్వభావం ఉన్నవారికి ఎప్ప టికీ ఈ కథల్లోని మర్మం అవగతం కాదు. మానవ స మాజ ంలో బతుకుతున్నా, వారు ఎప్పటికీ సంపూర్ణ మానవులు కాలేరు.

## ప్రత్యేక ఆధార్ శిబిరం

రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె అక్టోబర్8: 09/10/2024 లక్కిరెడ్డిపల్లి బస్టాండ్ నందు ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లక్కిరెడ్డిపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శ్రీరాములు తెలిపారు ఈ ప్రత్యేక శిబిరంలో ఆధార్అప్డేట్,ఫోన్ నెంబర్ లింక్ చేయుట,సంబంధిత ధ్రువపత్రాల ఆధారముగా,చిరునామా,పేరు పుట్టిన తేదీ,మార్పు చేయబడును అన్నారు, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## రాయచోటి అమీన్ హాస్పిటల్లో రోగులకు డ్రగ్స్...?




రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 8:–డగ్స్ ఉపయోగం చేస్తున్నాడని ఆసుపత్రి ప్రముఖ వైద్యుడిని బ్లాక్ మెయిల్ చేసిన బీహార్ సైబర్ నేరగాడు.6 విడతలుగా 2.20 కోట్లు బ్లాక్ మెయిల్ నేరగాడికి ట్రాన్స్ఫర్ చేసి మోసపోయిన ప్రముఖ వైద్యుడు.వైద్యుడి ఫిర్యాదుతో కేసునమోదు.ఆలస్యంగా వెలుగుచూసీన ఘటన.వైద్యుడు డ్రగ్స్ ఉపయోంగించకపోతే అంతమొత్తంలో బ్లాక్ మెయిలర్ కు అంత పెద్ద నగదు ఏందుకు ట్రాన్స్ఫర్ చేశాడని అనుమానం చేస్తున్న పట్టణ ప్రజలు. భాధితుడైనా ప్రముఖ వైద్యుడు ఫిర్యాదు మేరకు 487/2024 అక్టోబర్ 4న 318(4)BNS66-C,66-D ITA-2000-2008 చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్టు సమాచారం.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



అమరాపురం రాయల్ జర్నలిజం అక్టోబర్ 08: మండల పరిధిలోని బసవన్నపల్లి గ్రామం నందు మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనానికి లారీ ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు బసవన్నపల్లి అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా నిడుగల్లు హొబలి చిక్క బొమ్మనహట్టి గ్రామానికి తిప్పే స్వామి (48) అను వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా లారీ ఢీకొని వ్యక్తి ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

## బీజేపీ పార్టీ హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధించడంతో బీజేపీ నాయకుల సంబరాలు



రామసముద్రం.అక్టోబర్ 8 రాయల్ జర్నలిజం: రామసముద్రం లో బీజేపీ పార్టీ హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ నాయుడు,జిల్లా ఉపాధ్యక్షులు బిజెపి కృష్ణమూర్తి, నెల్లూరు యువమోర్చ ఇంచార్జ్ శ్రీనివాస మోదీ,జనరల్ సెక్రటరీ వి శేఖర్, ఎస్సీ మోర్చా కృష్ణప్ప, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరమణ, నారాయణ, శంకర తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్టిఐకి స్పందించని ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలి

రాయల్ జర్నలిజ, రాయచోటి, అక్టోబర్ 8:–భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) ప్రకారం సమాచార హక్కు ప్రాథమిక హక్కు. 1976లో, రాజ్ నారాయణ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులో, ఆర్టికల్ 19 ప్రకారం సమాచార హక్కు ప్రాథమిక హక్కుగా పరిగణించబడుతుందని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. భారత ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రధానులని, వారికి అధికారం ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రభుత్వ పనితీరు గురించి తెలుసుకునే హక్కు ప్రతిపరుడుకి ఉందని తెలిపింది.ఆ విధంగా ప్రభుత్వం 2005లో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించింది, ఈ ప్రాథమిక హక్కును వినియోగించుకోవడానికి అవసరమైన యంత్రాంగాలను అందిస్తుంది.ప్రభుత్వాన్ని మరియు దాని పనిని ప్రశ్నించడానికి సాధారణ పౌరులకు అధికారం కల్పించే అత్యంత ముఖ్యమైన చర్యలలో ఈ చట్టం ఒకటి. అవినీతి, ప్రభుత్వ పనిలో పురోగతి, ఖర్చులకు సంబంధించిన సమాచారం మొదలైనవాటిని వెలికితీసేందుకు పౌరులు మరియు మీడియా దీనిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం పౌరులకు అధికారం కల్పించడం, ప్రభుత్వ కార్యకలాపాలలో నిష్కాపట్యత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, అవినీతిని ఎదుర్కోవడం మరియు మన ప్రజాస్వామ్యం నిజంగా ప్రజల కోసం పనిచేసేలా చేయడం. సమాచారం ఉన్న పౌరుడు పాలనా సాధనాలపై అవసరమైన ట్రాక్‌ను ఉంచడానికి మరియు పాలించిన వారికి ప్రభుత్వం బాధ్యత వహించడానికి మెరుగ్గా అమర్చబడి ఉంటాడని చెప్పనవసరం లేదు. ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడంలో ఈ చట్టం ఒక ముఖ్యమైన అడుగు.అన్ని రాజ్యాంగ అధికారాలు, ఏజెన్సీలు, యాజమాన్యం మరియు నియంత్రణలో ఉంటాయి, అలాగే ప్రభుత్వం గణనీయంగా ఆర్థిక సహాయం చేసే సంస్థలు కూడా చట్టం పరిధిలోకి వస్తాయి. సమాచారం కోసం పౌరుల అభ్యర్థనకు సకాలంలో ప్రతిస్పందనను అందించడానికి యూనియన్ ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ అధికారాలను కూడా చట్టం ఆదేశించింది. ఇంతటి విశిష్ట కలిగిన సమాచార హక్కు చట్టానికి మన రామాపురం ఎమ్మార్వో రాజకీయ ఒత్తిళ్లతో నిర్వీర్యం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే......రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామం కు సంబంధించి గత నాలుగు సంవత్సరాలలో పోటీచేసిన అభ్యర్థుల వివరాలు అఫిడేవిట్లు మరియు గ్రామ కంఠముల వివరములు ప్రభుత్వ మరియు ఇనాం భూములు,దేవాదాయ భూములువివరాలు, చెరువులు ,కుంటలు ,వాగులు ,అన్యాకరమైనటువంటి, మరియు రామాపురం మండల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించినటువంటి భూ వివరములు ,మరికొన్ని సర్వే నెంబర్లకు సంబంధించి సబ్ డివిజన్ స్కెచ్ లు వంటి సమగ్ర వివరాలను సమాచార హక్కు చట్టం ప్రకారం అడిగిన ఇవ్వని రామపురం మండల తహసిల్దార్ గారిపై చర్యలు తీసుకోవాలని సదరు గ్రామానికి చెందిన జరిపిటి వీరాంజనేయులు ఆగస్టు 17 తారీఖున అడిగిన సమాచారం ఇవ్వకపోవడం అంతర్యం ఏమిటని వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా యువ నాయకుడు మజ్జిగ పాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సకాలంలో స్పందించని అధికారులపై జిల్లాస్థాయి అధికారులకు కంప్లైంట్ చేయడం జరుగుతుందని చట్ట ప్రకారం నడుచుకుంటామని తెలియజేశారు.

## జగన్మోహన్ రెడ్డి బ్యాచ్ ఫేక్ ఆటగాళ్లు

రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 8:రాష్ట్రమంతటా తిరుపతి లడ్డు విషయంలో జగన్ రెడ్డి మరియు ఇతని బ్యాచ్ సుబ్బారెడ్డి భూమన కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డి పవిత్రమైన భక్తాదులకు అందించే ప్రసాదము లడ్డులో కల్తీ చేసినందుకు దీని నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు అసత్యపు ప్రచారాలు చేస్తూ వైసిపి ఆటగాళ్లు పబ్బం గడుపుకుంటున్నారు ఇందులో భాగంగా రాయచోటి అన్నమయ్య జిల్లా పేరును కొత్త జిల్లాల్లో లేదని ఒక ఫేక్ ప్రింట్ తీసి సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు వీరికి బుద్ధి ఉన్నదా నేను అడుగుతున్నా జిల్లాల ఏర్పాటుకు ముందు నియోజకవర్గాల పునర్విభజన జరగాలి దాని తర్వాత కొత్త జిల్లాలు ఏర్పాటు జరుగుతుంది. ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కూడా బహిరంగ సభ నందు అన్నమయ్య జిల్లా అలాగే ఉంటుందని చెప్పారని తెలిపారు గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా సభాముఖంగా తెలిపారు తొందరలో జిల్లాలో



ప్రభుత్వ పక్కా భవనాలు శంకుస్థాపన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ కృషితో చేస్తారని తెలిపారు ఇప్పటికైనా ఫేక్ వీడియోలు ఫేక్ మాటలు మానుకోవాలని వైసిపి నాయకులకు హితవు పలికారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంజద్ అలీ ఖాన్ ఆంజనేయ రెడ్డి సాంబశివారెడ్డి రఫీ శేఖర్ రెడ్డి నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మద్యం షాపులుకు మంగళం

### 12 నుంచి ప్రైవేటుకు మద్యం షాపులు : చెన్నూరుకు 3 మద్యం షాపులు




చెన్నూరు, రాయల్ జర్నలిజం,అక్టోబర్,8: రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నడిచే ప్రభుత్వ మద్యం షాపులు ఈనెల 12వ తేదీ నుంచి రద్దు అవుతున్నాయి.12వ తేదీ నుంచి మద్యం షాపులు ప్రైవేటు పరం అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం షాపులు కోసం ఈనెల ఒకటో తేదీ నుంచి ఆన్లైన్. ఆన్లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కొక్క దరఖాస్తు రుసుము రెండు లక్షలు నిర్ణయించింది. ఈనెల 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.9వ తేదీ సాయంత్రం దరఖాస్తు గడువు ముగుస్తుంది. దరఖాస్తులన్నిటిని ఈనెల 11వ తేదీ లాటరీ పద్ధతిలో నిర్వహించి షాపు దక్కించుకున్న వ్యక్తికి మద్యం షాపు అప్పగిస్తారు. 12వ తేదీ నుంచి మద్యం షాపును నడుపు కోవచ్చు. చెన్నూరు మండలంలో జనాభా ప్రాతిపదికన మూడు మద్యం షాపులు వస్తున్నాయి. ప్రస్తుతం చెన్నూరులో మూడు ప్రభుత్వ మద్యం షాపులు నడుస్తున్నాయి. అలాగే చెన్నూరు మండలం చిన్న మాసుపల్లి గ్రామం వద్ద ప్రభుత్వ మద్యం షాపు నడుస్తున్నది. ప్రభుత్వ మద్యం షాపుల్లో వారి ఇష్టం వచ్చిన మద్యం రోజుకు ఒక మద్యం లభించేది. వివిధ రకాల నాసిరకం మద్యం తాగక తప్పడం లేదు.ఎన్నికల వాగ్దానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానంలో నాసిరకం మద్యం స్థానంలో మంచి మద్యం అందిస్తానని మద్యం ప్రియులు కు వాగ్దానం చేసిన విషయం తెలిసిందే. అలాగే ప్రభుత్వ మద్యం స్థానంలో అన్ని రకాల మద్యం లభించే విధంగా ప్రైవేటు మద్యం షాపులు తిరిగి ప్రవేశపెడతామని చెప్పడం జరిగింది. అందులో భాగంగా ఈనెల 12 నుంచి ప్రవేటు వ్యక్తుల ద్వారా మద్యం షాపులు నడవనన్నాయి.చెన్నూర్ లో మూడు మద్యం షాపులు దక్కించుకోవడం కోసం ఎక్కువమంది తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులే పోటీ పడుతున్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో హోమం



చెన్నూరు , రాయల్ జర్నలిజం,అక్టోబరు,8,: చెన్నూరు ట్రంకు రోడ్లో వెలసిన శ్రీ లలితా మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులతో కలిసి హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నెలలో ఘనంగా జరిగిన ధ్వజస్తంభ ,నవగ్రహాల ఏర్పాటు కార్యక్రమం గడిచి 41 రోజులు కావడంతో విశిష్టంగా ఆలయంలో హోమం కార్యక్రమాన్ని జరిపించారు .భక్తులు సతీ సమేతంగా హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంతో ప్రాశస్త్యం కలిగిన మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తుల దాతల ద్వారా వచ్చిన దాదాపు 35 లక్షల విరాళంతో ఆలయానికి నూతన శోభను సంతరించుకునేటట్లు ఆలయ కమిటీ నిర్మాణం చేపట్టారు . హోమం కార్యక్రమంహోమం జరిగిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## పాల రేట్లు పెంచి పాడి రైతులను ఆదుకోవాలి

రాయల్ జర్నలిజం, సంబేపల్లి, అక్టోబర్ 8:–:వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా యువ నాయకుడు మజ్జిగ పాల్ రెడ్డి మాట్లాడుతూ పాల రేట్లు పెంచి పాడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల నుంచి పాల సేకరణకు గత జగన్ ప్రభుత్వం అమూల్ కంపెనీ తో ఒప్పందం చేసుకుందని, అమూల్ పాల సేకరణ ధరలు పెంచడంతో పోటీ పెరిగి ప్రైవేట్ డెయిరీలు సైతం ధరలను పెంచడం వలన పాడి రైతులకు మేలు కలిగిందన్నారు. గతంలో గేదె పాలు లీటరు రూ 80 నుంచి రూ 90 రూపాలయల వరకు , ఆవుపాలు లీటరు రూ 35 నుంచి రూ 42వరకు ధరలు వుండేవన్నారు. ప్రస్తుతం పాల ధరలు బాగా తగ్గాయన్నారు. ప్రస్తుతం గేదె పాలు లీటరుకు రూ 65 నుంచి 70, ఆవుపాలు లీటరుకు రూ 25 నుండి రూ 34 చెల్లిస్తుండడంతో పాడి రైతులు నష్టాలును ఎదుర్కొంటున్నారన్నారు. పశువుల ధరలతో పాటు దానా, గడ్డి,పశువుల వైద్యం ఖర్చులు పెరగడంతో పాడి రైతులు చాలా ఇబ్బందులు పడుచున్నారన్నారు. వ్యవసాయం తరువాత పాడి పరిశ్రమపై ఈ ప్రాంత రైతులు ఎక్కువగా ఆధారపడి ఉన్నారన్నారు.బ్యాంకులు,డైరీలు, ప్రయివేట్ ఫైనాన్స్ ల ద్వారా అప్పులు చేసి పాడి ఆవులు, గేదెలును కొనుగోలుచేసుకుంటున్నారన్నారు. అన్నమయ్య జిల్లాలో తీవ్ర కరువు ప్రభావంతో పశు గ్రాసం అధిక భారమవుతోందన్నారు. రైతులు,మహిళలు తమ పిల్లల చదువుల కోసం, కుటుంభ పోషణ కోసం జీవనాధారంగా కొనసాగిస్తున్న పాడిపరిశ్రమను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ముఖ్యంగా రామాపురం మండలం లో భూకబ్జాలను మరియు రౌడీయిజాన్ని నిలువరించి పరిపాలనలో భాగంగా మరీ ముఖ్యంగా గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని మరియు పాడి రైతులుకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, మూతపడిన నాలుగు మండలాలలోని అమూల్ పాల డైరీలను పునః ప్రారంభించాలని,గేదె పాలు లీటరుకు రూ 80, ఆవుపాలు లీటరు కు రూ 40 ఉండేలా ధరలు నిర్ణయించాలని మజ్జిగ పాల్ రెడ్డి కోరారు.

## వైయస్సార్ జిల్లా పేరు మార్చడం తగదు




రాయల్ జర్నలిజం, రాయచోటి,అక్టోబర్ 8, వైయస్సార్ జిల్లా పేరును కడప జిల్లాగా మార్చాలని ప్రభుత్వం ప్రయత్నించడం తగదని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మజ్జిగపాల్ రెడ్డి పేర్కొన్నారు, మంగళవారం నాడు ఆయన మీడియా సమావేశం తో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివి, ఆ సేవలకు గుర్తింపు గానే ఆయన పేరు పెట్టారన్నారు, అప్పట్లో టిడిపికూడా ఈ అంశాన్ని వ్యతిరేకించలేదని వారు గుర్తు చేశారు,కడప జిల్లాగా పేరు మార్చాలని ప్రక్క జిల్లాకు చెందిన బిజెపి మంత్రి సత్య కుమార్ ప్రస్తుత సీఎంకు లేఖ రాయడం చాలా హేయమైన చర్యగా అభివర్ణించారు. జిల్లాల పెంపు మరియు జిల్లా పేర్లను మార్పు వంటి హేమమైన చర్యలను మానుకొని సూపర్ సిక్స్ పథకాలు, మహిళల రక్షణ, రాయలసీమ కరువు ప్రాంతాలపై దృష్టి సాధించి డైవర్ట్ పాలిటిక్స్ ను మానుకోవాలని మజ్జిగ పాల్ రెడ్డి పత్రిక మరియు మీడియా ద్వారా ప్రభుత్వానికి హెచ్చరించారు.

## సరస్వతీ దేవి అలంకరణతో ఆనంద పరవశం అయిన భక్తులు



రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె అక్టోబర్8 : లక్కిరెడ్డిపల్లి మండలం అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి, సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర దేవస్థానం, ఆలయ వ్యవస్థాప కులు చంద్రశేఖర్ రెడ్డి ధర్మపత్ని ఓబులేశ్వరమ్మ, ధర్మకర్త గొర్ల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల అర్చక స్వామి, శ్రీ హరి స్వామి చే అమ్మవారి అలంకరణ పూజ కార్యక్రమాలు ప్రతిరోజు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులు,తెలియజేశారు,ఈరోజు అమ్మవారు సర్వమంగళ దేవి సరస్వతిగా దేవి అమ్మవారిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగిచిందని ఆనంద పరవశమయ్యారు భక్తులు తెలియజేశారు

# ఎంపీడీవో మల్లీశ్వరి సేవలు మరువలేనివి



రాయల్ జర్నలిజం (వీరబల్లి)అక్టోబర్ 8 : వీరబల్లి మండల అభివృద్ధి అధికారి మల్లిశ్వరి సేవలు మరువలేనివని ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. బదిలీ సందర్భంగా ఆమెకు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఆమె వీరబల్లి నుండి బద్వేల్ కు బదిలీ అయిన సందర్భంగా ఆమె తో పాటు సిబ్బందిని కూడా ప్రజాప్రతినిధులు, ఎంపీపీ ఘనంగా దృశ్యాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వీరి సేవలు అమోఘమని పనిచేసిన దినాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు బాగా అందుబాటులో ఉంటూ ఎనలేని సేవ చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సర్పంచులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ త్రిపుర సుందరీ దేవి అలంకరణ



ఒంటిమిట్ట రాయల్ జర్నలిజం అక్టోబర్ 08: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కడప జిల్లా ఒంటిమిట్ట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానంలో మంగళవారం అమ్మవారు త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారంఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు ఏలేశ్వరం గురుస్వామి, ఏలేశ్వరం బాల గురునాథ శర్మ లు నిర్వహించారు. ముందుగా మహాగణపతి పూజ, పంచపాలక పూజ, అష్టదిక్పాలక పూజ , నవగ్రహపూజ, అమ్మవారి ప్రధాన కలశ మంటపారాధన, శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, నూతన వస్త్రధారణ, కనక భూషణ పుష్పతరువులతో ప్రత్యేక అలంకరణ, సహస్రనామార్చన ,అష్టోత్తర కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహా నివేదన , మంగళహారతి , తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. 9వ రోజైన నేడు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారములో భక్తులకు దర్శనము ఇవ్వనున్నారు. అలాగే సాయంత్రం నాలుగు గంటలకు తోటోత్సవాన్ని నిర్వహిస్తారు. దసరా ఉత్సవాల నిర్వహణను దేవస్థానం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు, ఇతర కమిటీ సభ్యులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# ప్రతీక అలంకారంలో శ్రీ మారెమ్మ అమ్మవారు



రామసముద్రం అక్టోబర్ 8 (రాయల్ జర్నలిజం):మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి వాసవి కన్యా పరమేశ్వరి అమ్మవారు. దుర్గమ్మ దిగువ పేటలో వెలిసిన శ్రీ చంద్రశేఖర్ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఉదయం ఆలయ గుంతల పేటలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.గుంత ఎంబడి, కొండూరు.గంపనపల్లి గ్రామాలలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసి పల్లి లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నందు వేణుగోపాల స్వామి ఆలయం నందు గ్రామ దేవత అయిన గంగమ్మ ఆలయం నందు దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ రూపాలలో వివిధ అలంకారాలు భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ రాత్రి పూట ఆలయ వద్ద సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భజన కార్యక్రమాలు చెక్కల కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యనిర్వహకులు భక్తులు పాల్గొన్నారు.


# సింహ వాహనంపై చిరునవ్వులు చిందిస్తున్న దుర్గాదేవి అవతారంలో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు





రామసముద్రం.అక్టోబర్ 8 రాయల్ జర్నలిజం.చిత్తూరు జిల్లా పుంగనూరు చదళ్ళు గ్రామంలో వెలసి ఉన్నశ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారికిశ్రీ దుర్గా దేవి అలంకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉషశ్రీ వేణుగోపాల్ రెడ్డి దంపతులచే ప్రత్యేక హోమాలు నిర్వహించారు.అమ్మవారి ఆలయాన్ని కర్ణాటక నుంచి తెప్పించిన వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన హోమ గుండాల వద్ద అమ్మవారి ప్రీతి కోసం ఋత్వికులు వివిధ హోమాలను నిర్వహించారు. లోక రక్షణ కోసం ముగ్గురమ్మల మూల స్వరూపంగా శ్రీ దుర్గా మాత అవతరించి అసురులను సంహరించిందని,నిత్యం శ్రీ దుర్గా మాత పూజ, శ్రీ దుర్గా స్తోత్రం, శ్రీ లలితా సహస్రనామ పారాయణం ప్రతి ఒక్కరూ పాటించాలని అర్చక స్వాములు వివరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులు, వారి కుటుంబీకులు హోమ పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు ట్రస్ట్ కార్యదర్శి శివ కుమార్ రెడ్డి బృందం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ఆవరణ దగ్గర ఏర్పాటు చేసిన కళా వేదిక నందు

# చెన్నూరులో శ్రీ లలితా దేవి అలంకారం

## శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంతో అమ్మవార్లు భక్తులకు దర్శనం





చెన్నూరు, అక్టోబర్,8, దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చెన్నూరు శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం ఆరవ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గణపతి పూజ . అభిషేక పూజలు నిర్వహించారు. సాయ ంత్రం ఆరున్నర గంటలకు అమ్మవారు శ్రీ లలితా దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అలంకారం ఉభయ దారులు మరియు ప్రసాద ఉభయ దారులు ఇండ్ల వద్ద నుంచి మేళ తాళాలతో అమ్మవారి సూత్రాలు పాడుతూ అమ్మవారి అలా వరకు ప్రసాదాలను తీసుకువచ్చారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి అమ్మవారు శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించారు. శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌడేశ్వరి దేవి ఆలయం. వాసవి కన్యకా పరమే శ్వరి దేవి రెండు ఆలయాలకు ఆరవ రోజు భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. ఎక్కువగా మహిళలు తరలివచ్చారు.

# ఎమ్మార్వో సార్ దారి ఎక్కడ?

## ప్రభుత్వ స్థలం పై భూబకాసురుల కన్ను పడితే కబ్జా..:చోద్యం చూస్తున్న రెవెన్యూ యంత్రాంగం.. :లబోదిబోమంటున్న భాదితులు....



రాయల్ జర్నలిజం,రాయచోటి, (ఎండపల్లి )అక్టోబర్ 8: ప్రభుత్వ ప్రభుత్వ స్థలం పై కొందరు భూబకాసురుల కన్ను పడితే కబ్జా కు గురౌతోంది. ప్రభుత్వ స్థలం ను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తున్నారు. ఎవ్వరికీ చెప్పాలో అర్థం కాక భాదితులు లబోదిబోమంటున్నారు.మామూళ్ల మత్తు లో రెవెన్యు సిబ్బంది పనిచేస్తున్నట్లు పలువురు బాధితులు రెవెన్యూ సిబ్బంది పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం ఎండపల్లి గ్రామం ఎగువ కొత్తపల్లి నందు సర్వేనెంబర్ 691 లో ఎల్లుట్ల రాజన్నతో పాటు దాదాపు ఐదు కుటుంబాల నివాసం ఉన్నారు.ఈ సందర్భంగా అక్కడ ప్రజల మాట్లాడుతూ691 సర్వే నెంబర్లు దాదాపు కుటుంబాలు 20 సంవత్సరాల నివసిస్తున్నాము 691వ సర్వే నెంబరు పట్టా భూమి ఎల్లుట్ల రాజన్నహౌతండ్రి నారాయణ అనుభవంలో ఉంది మా భూమి పక్కన ప్రభుత్వ భూమి ఉంది అక్కడే ఉన్న శ్రీరాములు స్వామివారికి కేటాయించిన గుడి ఎదురుగా ప్రభుత్వ భూమి ఉన్నది మాకు రావలసిన భూమి కూడా ఇది మాది అనడం జరిగిందన్నారు.తమదే భూమి అంటూ కబ్జాదారులుహౌ జంగం రెడ్డి గారి రాజారెడ్డి నిమ్మనపల్లి మూలాంటి వెంకట్ రెడ్డిహౌఇద్దరు కలిసి అక్కడ స్తంభాలు నాటడం ఎవరిని అడ్డు వస్తే వాళ్ళని బెదిరించడం అక్కడే ఉన్న గతంలో ప్రభుత్వం కట్టించినహౌ 60 కుటుంభాలకు సరఫరా అయ్యే నీటి ట్యాంకును జంగం రెడ్డి రాజారెడ్డి నిమ్మనపల్లి మూలింటి వెంకటరెడ్డి అను వీరిద్దరూ కలిసి జెసిబి పెట్టి తొలగించడం జరిగిందన్నారు.ఈ విషయంహౌ పై మా వద్ద ఉన్న కోర్ట్ నోటీసు తీసుకెళ్లి ఎమ్మార్వో పుల్లారెడ్డి వీఆర్వోహౌ విలేజ్ సర్వేర్హౌ లక్ష్మి చూపించడం జరిగిందన్నారు. ఎమ్మార్వో ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు.ఎన్నిసార్లు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి ఫలితం లేదని భాదితులు వాపోయారు. సర్వేర్ లక్ష్మి కి నా దగ్గర ఉన్న నోటీస్ చూపించాము అక్కడికి వచ్చి మా స్థలం ఎంతవరకు ఉందో అంతవరకు చూపించి బౌండరీస్ వేపించాలని విన్నవించినా సర్వేర్ స్పందించడం లేదన్నారు. జంగం రెడ్డి గారి రాజారెడ్డి నిమ్మనపల్లి మాలింటి వెంకటరెడ్డి వాళ్లు సర్వేలను పిలిస్తే గంటలో వచ్చి వాళ్ళకి వచ్చి వాళ్లకి ఇంతవరకు మీకు వస్తాది అని బౌండరీస్ చూపించి వెళ్లడం జరిగిందన్నారు. కోర్ట్ లో కేసు ఉంది కదా ఎందుకు కొలిచారు మేడం ను అడగగా ఎటువంటి స్పందన లేదన్నారు. అది వాళ్లు కు మూడుసార్లు వచ్చి కొలవడం జరిగింది అదేంటి మేము అడిగితే మాకేం తెలియదు పైన అధికారులనుహౌ కలవండి అని చెప్పడం జరిగిందిహౌ విఆర్వో చెప్పడం జరిగిందన్నారు. మా ఇంటి ముందర స్తంభాలు నాటి అక్కడ మన్ను తోలించిహౌ చదును చేసుకొనిహౌ మాకు దారి లేకుండా చేశారు. మీకు ఎటువంటి హక్కు లేదు మీరు ఎవరు చెప్పుకుంటారు చెప్పుకోండి అని జంగం రెడ్డి గారి రాజారెడ్డి నిమ్మనపల్లి మాలాంటి వెంకటరెడ్డి అను వీరిద్దరూ దౌర్జన్యంగా దురుసుగా ఆడవాళ్ళ పైన మాట్లాడుతూ మీకు దిక్కున చోట చెప్పుకోండని పేర్కొంటున్నారని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా సంభాధిత జిల్లా స్థాయి అధికారులు దీనిపై సమగ్ర విచారణ చేసి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని నాస్థలం కబ్జాకు గురికాకుండా చర్యలు చేపట్టాలని భాదితులు కోరుతున్నారు.

# మహా లక్ష్మి అలంకారంలో దుర్గమ్మ



రాయల్ జర్నలిజం,సంబేపల్లి అక్టోబర్ 8:-శరన్నవ రాత్రుల లో భాగంగా చలివేడు మండలం గుండ్ల చెరువు లో వెలసిన దుర్గమ్మ మంగళవారం మహా లక్ష్మి అలంకారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రమోద్ కుమార్ స్వామి ఆద్వర్యం లో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రతి రోజు వేకువ జామున అమ్మ వారి మూల విరాట్ మూర్తి కి పలు అభి షేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు,పలు రకాల పుష్పాలతో అమ్మ వారిని ప్రత్యేకంగా రోజుకో అలంకారం లో దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు.దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులందరికీ తీర్త ప్రసాదాల తో పాటు అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు.మండలం లోపూజారి వాండ్ల పల్లి ఇరుగు లమ్మ ఆలయం లో కూడా శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

# నూతన బోరును ప్రారంభించిన లక్ష్మీప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం చిన్నమండెం, అక్టోబర్ 8:-చిన్నమండెం మండలం, చిన్నర్సుపల్లె గ్రామంలో మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గ్రామంలో నీటి సమస్య తీర్చేందుకు నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలోనిరాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డి పల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీంతో నియోజకవర్గంలో నీటి సమస్య ఉన్న ప్రతి గ్రామంలో కొత్త బోర్లు వేసి, నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి బోరు బండి దగ్గర ప్రత్యేక పూజలు చేసి బోరును ప్రారంభించారు.

# ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టో తక్షణం వర్తింపజేయాలి

## ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్



రాయల్ జర్నలిజం,సంబేపల్లి సిబ్యాల, అక్టోబర్ 8:- ఇటీవలే జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టో -2024 హామీలను వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తక్కువ జీతాలు పొందే అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు, కన్సాలిడేటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపు చేస్తామన్నా హామీని తక్షణం అమలు చేయాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. 2019-2024 సంవత్సరాల గత అయిదేళ్ల పాలనలో ప్రధాన వ్యవస్థలన్నీ విధ్వంసం అయ్యాయని,ముఖ్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు, అవమానాలకు గురయ్యారని, వారి గౌరవాన్ని పునః ప్రతిష్టింప చేసి పూర్తి అనుకూల వాతావరణంలో వారు పనిచేసేలా తగు చర్యలు చేపడతామని ఎన్డీఏ కూటమి ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో హామీలు వెంటనే నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం కాలంలో ఉద్యోగులు నిత్యం పోరాడి సాధించుకున్న ఆంధ్రప్రదేశ్ రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ ఆఫ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ఆక్ట్ 30 ( ఆక్ట్ 30 ఆఫ్ 2023) , జివో యం యస్ నెంబర్ 114 ప్రకారం 10117 మంది అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను అందరికీ వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సీపీయస్ /జీపీయస్ విధానాన్ని పునః సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తామన్న ఎన్నికల హామీని కార్యరూపం దాల్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగేఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ అమలు చేస్తామని, అలవెన్సులు,పేమెంట్స్ పైన కూడా పున:పరిశీలన చేస్తామని ,ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తామన్న హామీని వేనువెంటనే ఆచరణలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని ఉద్యోగులకు, పెన్షనర్స్ కు ప్రతి నెలా 1వ తారీఖున జీతాలు, పెన్షన్లు చెల్లిస్తామని, వారికి రావాల్సిన బకాయిలు కూడా చెల్లించే ఏర్పాటు చేయబడుతుందని. పెన్షనర్స్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోంటామన్న హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగేవాలంటీర్ల గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు చేస్తామన్న ఎన్నికల హామీని తుచ తప్పకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనాడు సమాజ హితానికి చేదులు పెట్టినట్లు, సమాజం మొత్తానికి క్యాన్సర్ జబ్బులాంటి అవినీతి, అక్రమాలకు భూస్థాపితం చేయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పూను కోవాలని, అవినీతి అంతం, చంద్రన్న పంతం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే 2002 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్న కాలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో బోగస్ సర్టిఫికేట్లుతో కాంట్రాక్టు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (మెల్) ఉద్యోగుల రూపం చోరబడడం జరిగిందని ఆయన తెలిపారు. ఆ సందర్భంగా చంద్రబాబు నాయుడు గారు బోగస్ సంస్థల మాఫియా మూఠా అటలు కాకుండా ఉండడానికి, బోగస్ సర్టిఫికేట్లు నిషేధించి ఏరివేతకు పూనికోని హెల్త్ అసిస్టెంట్ల నోటిఫికేషన్ రద్దు చేయడం జరిగిందని, మాఫియా మూఠా అబద్ధాలతో కూడిన తప్పుడు సమాచారం కోర్టులకు చెప్పి ప్రభుత్వం ప్రయత్నాలను అడ్డుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం కాలంలో బోగస్ సర్టిఫికేట్లు బాధితులు రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ వారికి పిర్యాదు చేయడం, దానికి స్పందించిన అధికారులు విచారించి ఆ సంస్థలకు రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాలు అనుమతులు మంజూరు చేయలేదని,అందుమూలాన రద్దుకు సంబంధించి ప్రస్థానం అవసరం లేదని, ప్రభుత్వం చేత అనుమతులు పొందని కారణంగానూ అవి అన్నీ ముమ్మాటికీ బోగస్ సంస్థలేయని,ఆ సంస్థల పేరుతో అచ్చు వేయించుకొన్న సర్టిఫికేట్లు అన్ని బోగస్ వేయనే విషయాలన్నీటినీ కోర్టు లో దృష్టికి తీసుకెళ్లకపోవడానికి కారణాలు కూడా వారికే తెలియాలని, వారిచ్చిన అఫ్రిషియల్ రిపోర్ట్ సిఫార్సులు ద్వారా తెలుస్తోందని ఆయన తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక శ్రద్ధతో, ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసి బోగస్ సర్టిఫికేట్లు నిషేధించి ఏరివేయాలని, బాధితులకు సత్వర న్యాయం చేయాలని, “ఇది మంచి ప్రభుత్వం”మాత్రమే కాదు, కూటమి ప్రభుత్వం చాలా మంచి ప్రభుత్వం అని ప్రపంచానికి చాటాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# Where is the path of Mmarvo sir?

## *If the eye of the Land Collector falls on the government land, it will be seized*
## *The revenue mechanism that is looking at Chodyam..*

Royal Journalism, Rayachoti, (Endapally) October8: If the eyes of some landowners fall on the land of the government, it will be seized. The revenue system which is supposed to protect the government space is being investigated. They don't know what to say to anyone, but they say they are not going to benefit. Many victims are criticizing the revenue staff as they are working under normal intoxication. Going into the details.. Ellutla in Survey No. 691 of Upper Kothapalli village of Endapalli village of Rayachoti mandal of Annamaiya district.Along with Rajanna, there are about five families living there.""On this occasion, the people said that there is survey number 691, almost the families have been living there for 20 years. Survey number 691 is in the possession of Ellutla Rajanna's father Narayana. There is government land next to our land. The encroachers, Jangam Reddy Gari Rajareddy Nimmanapally Moolinthi Venkat Reddy, together with Jangam Reddy Gari Rajareddy Nimmanapally Moolint, threatened to plant poles there, if anyone obstructed them, the water tank that was built by the government to supply 60 families was removed by Jangam Reddy Rajareddy Nimmana pally Moolinthi Venkata Reddy together with JCB. He said that he took the court



notice we have on this matter and showed it to MRO Pullareddy VRO Village Surveyor Lakshmi. He said that no action has been taken by MRO The victims complained that there was no result till now. We showed surveyor Lakshmi the notice with me, he came there and asked us to show the extent of our land and draw the boundaries, but the surveyor did not respond. Jangam Reddy Gari Rajareddy Nimmanapalli Malinti Venkata Reddy said that if they called the surveys, they would come within an hour and show them the boundaries that they would have received so far. There is a case in the court and when I asked the madam why they measured it, she said there was no response. They came and measured it three times, and when we asked, they told us to meet the higher authorities. The front pillars of our house were stripped and flattened, making it impossible for us to pass through. You have no right, say who you say, Jangam Reddy Gari Rajareddy Nimmanapalli, Venkata Reddy like us, the two of them are brutally talking about women and telling you not to tell them anywhere. now Reddy Gari Rajadena Reddy Nimmanapalli Malinti Venkata Reddy, if they call for surveys, they will come to them within an hour and show them the boundaries that they will come to you so far. There is a case in the court and when I asked the madam why they measured it, she said there was no response. They came and measured it three times, and when we asked, they told us to meet the higher authorities. The front pillars of our house were stripped and flattened, making it impossible for us to pass through. You have no right, say who you say, Jangam Reddy Gari Rajareddy Nimmanapalli, Venkata Reddy like us, the two of them are brutally talking about women and telling you not to tell them anywhere. Even now, the concerned district level officials are demanding a comprehensive inquiry into the matter and action should be taken against the encroachers so that Nasthalam is not encroached upon.

# Driving under the influence of alcohol will result in strict action

## *CI Viswanatha Reddy actively inspecting vehicles in the town*



Royal Journalism Rayachoti, October 8: Traffic CI Viswanatha Reddy has warned that strict action will be taken if driving under the influence of alcohol. Recently, during the inspection of vehicles, cases were registered against 10 people who were driving under the influence of alcohol and they were produced in court. The Special Judicial Second Class Judge imposed a fine of Rs.105000 on each of the 10 people. He was inspecting vehicles at many intersections in Rayachoti town and it seems that many motorists discussed that he looks like a lion's dream in the eyes of those who drive vehicles under the influence of alcohol. However, many people are saying that traffic CI Viswanatha Reddy who is taking strict action against those who drive vehicles under the influence of alcohol without giving in to any pressure is a shame.

## కర్ణాటక అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్: ఎస్సై



రామసముద్రం అక్టోబర్ 8,( రాయల్ జర్నలిజం): రామసముద్రం మండలంలో కర్ణాటక అక్రమంగా మద్యం తీసుకొస్తున్న చింతామణి తాలుక కేంపదేనాహళ్లి గ్రామానికి చెందిన మురళీ కుమార్ 29 తండ్రి రాజన్న కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా టెట్రా ఫ్యాకెట్లు కర్ణాటక మద్యం ప్యాకెట్లను అమ్మకానికి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే ఎస్సైవెంకటసుబ్బయ్య తన పోలీస్ బృందంతో సదరు వ్యక్తి నుంచి విలువైన కర్ణాటక మద్యం ప్యాకేట్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

## సామ్ సంగ్ ఇండియా యాజమాన్యం భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలి




రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 8: సిఐటియు జాతీయ కమిటీ పిలుపుమేరకు తమిళనాడు పెరంబదూర్ సామ్సంగ్ ప్లాంట్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని సీఐటీయూ ఆలిండియా కమిటీ పిలుపు మేరకు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలోస్థానిక గాంధీబజార్ లోని రాయచోటి శాంసంగ్ షాప్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిఎ.రామాంజులు మాట్లాడుతూ,తమిళనాడు శ్రీ పెరంబదూర్ ప్రాంతంలోని సాంసంగ్ పరిశ్రమలో గత నెల రోజుల నుంచి 1500 మంది కార్మికులు ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్నారని తెలిపారు. దక్షిణ కొరియాకు చెందిన బహుళ జాతి సంస్థ సాంసంగ్ భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పుడు, భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని, రాజ్యాంగం ప్రకారం కార్మికులు సంఘం పెట్టుకునే హక్కుని గుర్తించాలని, ధరలకనుగుణంగా వేతనాలు పెంచేదాకా ఈ సమ్మెచేసే కార్మికులకు దేశవ్యాప్తంగా మద్దతు తెలియజేస్తామని తెలిపారు. ప్రపంచ సాంసంగ్ వ్యాపారంలో 20% భారతదేశం నుంచే లాభాలను తీసుకుంటూ, భారత కార్మికులను బానిసలుగా చూడడం మానుకోవాలని హెచ్చరించారు. దక్షిణ కొరియాలో పనిచేసే కార్మికులకు 13వేల డాలర్లు చెల్లిస్తూ, భారతదేశ కార్మికుడికి 300 డాలర్లు మాత్రమే చెల్లించడాన్ని తప్పుపట్టారు. బిజెపి ఆర్ఎస్ఎస్ పెద్దలు ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా, స్వదేశీ నినాదం ఇవ్వడమే కాదని విదేశీ బహుళజాతి కంపెనీ అయిన శాంసంగ్ భారత కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న అనాగరిక చర్యలను ఖండించి, భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకునేలా సాంసంగ్ యాజమాన్యాన్ని ఆదేశించాలని సెలవిచ్చారు. తమిళనాడు ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించాలనే పేరుతో కార్మికుల పోరాటాలను పోలీసులతో నిర్బందంతో ముగించాలని చూస్తే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సి రాంబాబు తిరుపాల్ రమణ నాగమ్మ రమణమ్మ నాగరాజు మరియు మున్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ లు పంపిణీ కార్యక్రమం

రాయల్ జర్నలిజం రాయచోటి అక్టోబర్ 8: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డే సందర్భంగా లయన్ వి నారాయణ రెడ్డి గారి ఆర్థిక సహాయముతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పీ.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత లయన్ వి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఎయిర్ ఫోర్స్ డే సందర్భంగా ఎయిర్ ఫోర్స్ డే నందు నేను చేసిన సేవలకు జ్ఞాపకార్థముగా నా వంతుగా ఈరోజు ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.అనంతరం హాస్పటల్ సూపరిండెంట్ డా.డేవిడ్ సుకుమార్, సీనియర్ వైద్యులు డా. మహేశ్వర్ రాజు మాట్లాడుతూ మాజీ సైనికులు లయన్ వి.నారాయణ రెడ్డి గారు దేశం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఇండియన్ ఎయిర్



ఫోర్స్ లో ఉంది రిటైర్డ్ అయి కూడా తమ వంతుగా ప్రజలకు మంచి చేయాలనే తపన ఆయనలో ఉందని మనందరం ఆయనను చూసి ఆపదలో ఉన్నవాళ్లకు మా వంతుగా సహాయం చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరి నాథ్ రెడ్డి,జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర,లయన్ పవన్ కుమార్ నాయుడు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్ న్యూస్.. పోలవరం నిర్మాణానికి మరో రూ.2 వేల 800 కోట్లు విడుదల



అమరావతి : ఎన్‌డీఏ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక భాగస్వామి కావడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులు చకచకా వచ్చేస్తున్నాయి. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఉన్న నేపథ్యంలోనే కేంద్రం ఒక కీలక నిర్ణయాన్ని తీసుకుంది.పోలవరం నిర్మాణానికి సంబంధించి 2,800 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అందులో రూ.800 కోట్లు పాత బకాయిల కింద, 2000 కోట్ల రూపాయలు అడ్వాన్స్ కింద చెల్లించినట్లు అధికారుల వివరణ ఇచ్చారు.నెల క్రితం 30,436 కోట్ల రూపాయల రెండో డీపీఆర్‌ను ఆమోదించింది కేంద్ర కేబినెట్. ఆ మేరకు రూ. 2,800 కోట్ల ను తాజాగా విడుదల చేసింది. దీంతో హర్షం వ్యక్తం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. మొదటి డీ పీ ఆర్ కంటే రూ. 12,157 కోట్ల అదనంగా రెండో డీ పీ ఆర్ ఆమోదం పొందడంతో ఆ నిధులను రెండేళ్లలో ఇవ్వనున్నట్టు కేంద్రం బడ్జెట్ లో పేర్కొంది. ఆ మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 6వేల కోట్లు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 6,157 కోట్లు ఇస్తామన్న కేంద్రం,తాజాగా రూ. 2,800 కోట్లను విడుదల చేసింది.

### రెండో డీపీయర్ రూ.30,436 కోట్లకు ఆమోదం

పోలవరం నిర్మాణం దశాబ్దాల కల. దాదాపు స్వాతంత్రం వచ్చినప్పటినుంచి ఈ డిమాండ్ ఉన్నా 2004 తర్వాత దానిపై ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి. మొదట్లో దాని నిర్మాణ అంచనా రూ.10 వేల కోట్ల నుంచి ఏళ్లు గడిచే కొద్దీ అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో మొదటి డీ పీ ఆర్ ను ప్రధాని మోదీ 1.0 ప్రభుత్వం రూ. 18,279 కోట్లకు ఆమోదం తెలిపింది. అయితే భూ సేకరణ, నిర్వాసితుల పునర్నిర్మాణ వ్యవహారాలు భారీగా పెరగడంతో ఒకానొక దశలో దాని వ్యయం రూ. 30, 436 కోట్లుగా అంచనా వేసి రెండో డీ పీ ఆర్ ను పంపారు. దాన్ని మోదీ 3.0 ప్రభుత్వం నెల కిందట ఆమోదించి బ్యాలెన్స్ అమౌంట్ రూ. 12,157 కోట్లను రెండేళ్లలో ఇస్తామని బడ్జెట్ లో పేర్కొంది. ఆ మేరకు తాజాగా రూ. 2,800 కోట్లు విడుదల చేసింది.

### ప్రస్తుత అంచనా రూ. 60 వేల కోట్లు

వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, భూ సేకరణకు చెల్లించాల్సిన బకాయిలు, నిర్వాసితుల పునర్నిర్మాణం ఖర్చు ఏటికేడు భారీగానే పెరుగుతూ ఉంది. మొదట్లో రూ. 18,257 కోట్లు, రెండో డీ పీ ఆర్ తయారు చేసింది 2018 లో అయితే అప్పుడు దాని అంచనా వ్యయం రూ. 30,436 కోట్లు. తర్వాత మళ్ళీ ఐదేళ్లు పూర్తి కావడం తో తాజాగా అది రూ. 60 వేల కోట్ల వరకు చేరి ఉంటుందని అంచనా. అయితే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన నేపథ్యంలో మొదట భూ సేకరణ చెల్లింపు అంశం పై కేంద్రం కొంత ఆలోచించినా తాజాగా రాష్ట్రం, కేంద్రం లోనూ ఎన్ డీ ఏ నే ఉండడం తో మూడో డీ పీ ఆర్ ను కూడా త్వరలోనే కేంద్రానికి పంపి ఆమోదింపచేసుకోవాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

### ప్రాజెక్టు సందర్శకుల ఖర్చు రూ. 23 కోట్లు విడుదల

గత తెలుగుదేశం ప్రభుత్వం 2018-19 మధ్య పోలవరం నిర్మాణాన్ని సందర్శించే సామాన్య జనానికి ఉచిత బస్ లు, అక్కడ భోజన సదుపాయం కల్పించింది. అయితే తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ నిధులను ఇవ్వకపోవడం తో కాంట్రాక్టర్ హైకోర్టు కు వెళ్లడంతో 12 శాతం వడ్డీతో చెల్లించాలని కోర్టు ఆదేశించింది. దీంతో రూ. 23 కోట్లను ఆ బకాయిల కింద విడుదల చేసింది ప్రభుత్వం.

## నూతన ఎంపీడీవో రామారావుకు సన్మాన కార్యక్రమం



అమరాపురం రాయల్ జర్నలిజం అక్టోబర్ 8:మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన రామారావుకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేసే అధికారిగా రామారావుకు మంచి గుర్తింపు ఉందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌడనకుంట విశ్వేశ్వర, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నాగోనపల్లి మంజునాథ్, మద్దనకుంట రఘు, గురు సిద్ధప్ప ,చన్నప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## హేమావతిలో పొలం పిలుస్తోంది



అమరాపురం రాయల్ జర్నలిజం అక్టోబర్ 08: మండల పరిధిలోని హేమావతి గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మరియు వ్యవసాయ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వారు మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంట ఎరువు కానీ, రసాయన ఔషధ వాడకాలు పై అవగాహన తీసుకోవాలని అలానే అధిక పంట దిగుబడి సాగు చేయాలని అందుకు ప్రభుత్వం నుంచి అందించు సబ్సిడీ విత్తనాలు మరియు ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పంచాయతీ కన్వీనర్ తిప్పా జఫ్ఫా, కుమారస్వామి, జయ కుమార్, రామచంద్రప్ప, గున్నేపల్లి దయానంద ,ఓబుల రాజు, మాజీ ఎంపిటిసి శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి, జనసేన అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులు అమర్నాథ్ రెడ్డి, దేవి రమ్మ, ఎంపీటీసీ ఓంకార స్వామి,అనుబంధ శాఖలు అధికారులు హాజరై వారి వారి శాఖల యందు జరుగుతున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించడం జరిగింది.హాజరైన అధికారులు, సెరికల్చర్ అధికారి వేణుగోపాల్ నాయక్, రైతు సేవ కేంద్రాల అధికారులు శైలజ ,తేజ తదితరులు పాల్గొన్నారు.

# యువత అభివృద్ధి జరగాలంటే విద్యారంగం సంస్కృతి మారాలి

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



బాపట్ల, అక్టోబర్ 08 (రాయల్ జర్నలిజం) స్వర్ణాంధ్ర 2,047 జిల్లా స్థాయి అవగాహన సదస్సు మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను నిలపడానికి కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళుతుందని రాష్ట్ర మంత్రి రవికుమార్ చెప్పారు. అధికారులు బాధ్యతతో శ్రమిస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగలమన్నారు. బకింగ్ హామ్ కెనాల్ అభివృద్ధి చేసుకోగలిగితే బోట్ల ద్వారా రవాణా పెరుగుతుంది ఆదాయ వనరుగా మారుతుందన్నారు. ప్రతి గ్రామానికి తాగునీరు అందాలి, మరుగుదొడ్లు ఉంటేనే స్వచ్ఛత అమలవుతుందని సూచించారు. ప్రపంచీకరణ వ్యవస్థతో పోటీపడేలా యువత అభివృద్ధి జరగాలంటే విద్యారంగం సంస్కృతి మారాలని చెప్పారు. బాపట్ల జిల్లాలో వ్యవసాయ, ఆక్వా రంగాలలో ఉత్పత్తులు గణనీయంగా పెరిగేలా ప్రణాళికలు రచించడం అభినందనీయమని మంత్రి రవికుమార్ చెప్పారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో చివరిలో ఉన్న ప్రతి ఎకరాకు నేరు అందిస్తే ఉత్పత్తులు మరింత పెరుగుతాయన్నారు. బీచ్ ల వద్ద సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. దీంతో వారానికి 2000 నుంచి 10000 మంది పర్యాటకులు వస్తారన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ చేపట్టాలన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రజల జీవనం మెరుగుపడాలని సూచించారు. బాపట్ల జిల్లా అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా అధికారులు ప్రణాళికలు రూపొందించడం అభినందనీయం అన్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి జరిగితే జిల్లా, రాష్ట్రం, దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. స్వర్ణాంధ్ర దిశగా బృహత్తరమైన ప్రణాళిక, మంచి ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి సీఎం తీసుకువెళ్తున్నారని వివరించారు. వికసిత భారత్ 2047 దిశగా అందరూ అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వర్ణాంధ్ర లక్ష్యం, విజన్ బాపట్ల దిశగా అడుగులు వేయాలని ఆయన సూచించారు. ప్రజల తలసరి ఆదాయం రూ.1.84 లక్షలు ఉండగా, రూ.15 లక్షలకు పెరగాలని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి మోదీ మిషన్ మోడ్ లో పనిచేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ బాపట్ల ప్రణాళికలో 50 వేల మంది క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించారని ఆయన వివరించారు. చీరాల ఏరియా ఆసుపత్రిని జిల్లా వైద్యశాలగా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో బౌద్ధ స్తూపం, సూర్యలంక బీచ్, చీరాల ఓడరేవు, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన వివరించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించామని తెలిపారు.భవిష్యత్తు తరాలకు అందరూ కలిసికట్టుగా తోడ్పాటునందించాలని పర్చూరు





శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. సూక్ష్మ ప్రణాళికతోనే అభివృద్ధిని సాధించగలమన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. ప్రతి ఎకరాకు నీరందిస్తేనే ఇది సాధ్యమన్నారు. భవిష్యత్తు తరాలకు అన్ని వనరులు సమకూర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.కోస్తా తీర ప్రాంతంలో ప్రజలందరికీ సురక్షితమైన తాగు నీరు సమృద్ధిగా అందించగలిగితే అభివృద్ధి బాటలోకి బాపట్ల జిల్లాలో అడుగులు వేస్తోందని చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య అన్నారు. చేనేత రంగాన్ని ఆధునికీకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాపట్ల జిల్లాలో బీచ్ ల అభివృద్ధి జరిగితే భవిష్యత్తులో అన్ని రంగాలు అభివృద్ధిలోకి వెళ్తాయని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. అందుబాటులో ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే అభివృద్ధి చాలా సులువేనన్నారు. 2,047 నాటికి మనం ఏం చేయాలి, ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళ్లాలో ప్రణాళికలతో సాగాలన్నారు. అనంతరం మత్స్యకారుల కొరకు ఇస్రో రూపొందించిన ట్రాన్స్ పాండర్ లను 150 మంది మత్స్యకారులకు మంత్రులు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 40 వేల రూపాయలు విలువచేసి ఒక్కొక్క యంత్రం పనితీరును వివరించారు. స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంపై పాఠశాలల్లో ఏర్పాటుచేసిన క్విజ్, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థినిలకు ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూరేపల్లి విద్యార్థినికి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి



భట్టిప్రోలు, అక్టోబర్ 8 (రాయల్ జర్నలిజం): స్వర్ణాంధ్ర 2047 అనే అంశం పై ఇటీవల నిర్వహించిన వక్తృత్వ పోటీలలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన మా పాఠశాల పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని శనగపల్లి నవ్య మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతిని అందుకున్నదన్నదని మండలంలోని సూరే పల్లి విపి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు విచ్చేసి విద్యార్థుల బహుమతి ప్రధానంలో పాల్గొన్నారని హెచ్ఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూరే పల్లి పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో శిక్షణ ఇచ్చిన కె. శ్యామ్ కుమారిని,వి ద్యా ర్థిని శనగపల్లి నవ్య ను పాఠ శాల పాలకవర్గ అధ్యక్షు లు వేపూరి చలమ య్య, కార్య దర్శి రావు వెంకట కృష్ణారా వులు, పలువురు ఉపాధ్యా యులు అభినందనలు తెలియ జేశారు.



# అందుబాటులో ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలి



బాపట్ల, అక్టోబర్ 08(రాయల్ జర్నలిజం) స్వర్ణాంధ్ర-2047 కు సంబంధిం చిన విజన్ బాపట్ల నూతన ఆవిష్కరణ, ప్రణాళిక రూపొందించడం కొరకు స్థానిక కలెక్టరేట్ లో సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, పరుచూరి శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూబాపట్ల జిల్లాలో బీచ్ ల అభివృద్ధి జరిగితే భవిష్యత్తులో అన్ని రంగాలు అభివృద్ధిలోకి వెళ్తాయని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే అభివృద్ధి చాలా సులువేనన్నారు. 2,047 నాటికి మనం ఏం చేయాలి,ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళ్లాలో ప్రణాళికలతో సాగాలన్నారు. అప్పుడే గాంధీజీ కన్న కలలు సహకారం అవుతాయన్నారు. ఆక్వా పర్యాటక రంగం అభివృద్ధికి మంచి ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు.అనంతరం మత్స్యకారుల కొరకు ఇస్రో రూపొందించిన ట్రాన్స్ పాండర్ లను 150 మంది మత్స్యకారులకు మంత్రులు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 40 వేల రూపాయలు విలువచేసి ఒక్కొక్క యంత్రం పనితీరును వివరించారు. స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంపై పాఠశాలల్లో ఏర్పాటుచేసిన క్విజ్, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థినిలకు ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ధనలక్ష్మి దేవిగా వాసవి అమ్మవారు



భట్టిప్రోలు, అక్టోబర్ 8(రాయల్ జర్నలిజం) దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 6వ రోజైన మంగళవారం శ్రీవాసవి మాత అమ్మవారు శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి పూజలను మాటూరు తాండవ కృష్ణమూర్తి-లక్ష్మీ సుజాత, మద్దుల గోవిందరాజులు-చంద్ర లక్ష్మీ కుమారి,బూర్లే వెంకట సుబ్రహ్మణ్యం- వెంకట శ్రీలక్ష్మి, బొలిశెట్టి వెంకట సునీల్ కుమార్-శ్రీలక్ష్మి, తూనుగుంట్ల ఈశ్వర్- ఆల్వార్ హారిక, మోటూరు వెంకట శివ నాగేశ్వర రావు- వెంకటలక్ష్మి కుమారి, ఆకుల వెంకటేశ్వరరావు- ఝాన్సీ వాణి, కొత్త, మాసు భాస్కరరావు- సరోజిని,తూనుగుంట్ల వెంకటేశ్వర గుప్తా- రమాదేవి మరో ఆరుగురు దంపతులు పూజలు నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మ భక్తులచే పూజలు జరిపించారు. అమ్మవారికి అలంకారాలను తూనుగుంట్ల శ్రీనివాసరావు, తూనుగుంట్ల వెంకట లక్ష్మీనరసింహారావు, ఆత్మూరి ప్రేమ సాయి హరనాథ్ లతో పాటు మరో 11 మంది అమ్మవారికి అలంకా రాలు చేయించారు. మానేపల్లి కాశీ విశ్వేశ్వర రావు-రమా పద్మావతి, తడికమళ్ళ పుల్లారావు- రామలింగేశ్వరమ్మ, మానేపల్లి సాయి గణేష్ కుమార్-శశికళ, మద్దుల శ్రీనివాసరావు- లక్ష్మీ నాగకుమారి, మాజేటి వెంకట ధర్మ తేజ-ఝాన్సీ లక్ష్మి దంపతు లు ప్రసాద ద్రవ్యాలను అందించారు.లక్కీడిప్ ను బొలిశెట్టి వెంకట సునీల్ కుమార్ ఆధ్వర్యంలో,బొలిశెట్టి వెంకట నాగ మణికంఠ శ్రీరామ్,వెంకట నాగ సాయి కనకమహాలక్ష్మి స్పాన్సర్ చేశారు. రాత్రి 7 గంటలకు ధనలక్ష్మి అమ్మవారికి ముత్యపు శంఖుతో 150 మంది మహిళల సామూహిక కుంకుమ పూజ ను దేవస్థాన మహిళా కమిటీ సభ్యులైన బోర్లు అరుణ కుమారి తూనుగుంట నాగ సుధారాణి,మాటూరు గృహలక్ష్మి కొత్త మాసు ధనలక్ష్మి ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూ నుగుంట్ల సాయిబాబా, గౌరవ అధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చయ్య,కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర, కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# సీఎం సహాయ నిధికి రూ 33,880 వేలు



భట్టిప్రోలు,అక్టోబర్ 8 (రాయల్ జర్నలిజం): ఇటీవల కురిసిన భారీ వరదల కు విజయవాడ,మరియు కృష్ణానది పరివాహక లంక గ్రామాలు భారీగా దెబ్బ తిన్న నేపథ్యంలో,మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లిఖార్జునరావు ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామంలో విరాళాలు సేకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావుసోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 33880 లు సేకరించటం జరిగిందని,ఈ నగదును చెక్కు రూపంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కి అందించాలనే సంకల్పంతో వేమూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వద్దకు వెళ్ళామన్నారు. చెక్కు ను ఆనందబాబు కు గుంటూరులోని ఆయన కార్యాలయంలో కలసి అందించా మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ పులికొండ మల్లిఖార్జునరావు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఏ నుగుణ, ఉపాధ్యాయులు చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెడ్డి సేవా మిత్రా ఆధ్వర్యంలో అభినందనలు



బాపట్ల, అక్టోబర్ 08 (రాయల్ జర్నలిజం) డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులుగా దొంతిరెడ్డి ఏడుకొండల రెడ్డిని నియమించటం హర్షనీయమని "రెడ్డి సేవా మిత్రా" బాపట్ల నియోజకవర్గం అధ్యక్షులు నంగు గోవర్ధన్ రెడ్డి, "రెడ్డి సేవా మిత్ర" బాపట్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు అక్కల రమణారెడ్డి తెలిపారు. డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన సాక్షి పత్రిక విలేఖరి దొంతిరెడ్డి ఏడుకొండల రెడ్డికి "రెడ్డి సేవా మిత్రా" ఆధ్వర్యంలో మంగళవారం కర్లపాలెం లోని రెడ్డి సేవా మిత్ర కార్యాలయంలో శాలువా కప్పి పూలమాలవేసి చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి, రమణారెడ్డి మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేస్తూ జర్నలిజం విలువలను కాపాడుతూ ప్రజా సమస్యలను పత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించతానికి కృషి చేస్తున్న ఏడుకొండల రెడ్డి అభినందనీయులని చెప్పారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో "రెడ్డి సేవ మిత్ర" నాయకులు ఏట్ర ప్రసాద్ రెడ్డి, దొంతి రెడ్డి ప్రసాద్ రెడ్డి, పోలి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆరవ రోజుకు చేరిన ఆరాధనోత్సవాలు



భట్టిప్రోలు,అక్టోబర్ 8(రాయల్ జర్నలిజం) మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో 106 వ ఆరాధనోత్సవాలు సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరాయి.ఉదయంశ్రీ బాబా వారికి గంధభిషేకం చేయడం జరిగింది.అభిషేక కార్యక్రమాల్లో ఆలపాటి సురేంద్ర- ఉషారాణి,బొంత కృష్ణ- తన్మయి,పట్టంశెట్టి భాస్కరరావు- భద్రకాళి,కొలుసు వెంకట శివాజీ-భూలక్ష్మి, తుంపూడి సాంబశివ వీర వెంకట శ్రీనివాసరావు- మోహన కుమారి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారికి వాకా వెంకటేశ్వరరావు, వేల్పూరి శ్రీనివాసరావు, తూనుగుంట్ల వెంకట లక్ష్మీనరసింహారావు, ముద్దుల బాలాజీ అయ్యప్ప,తడికమల్ల పుల్లారావు, తిరువీధుల శ్రీధర్, కంచె రమేష్ బాబు, చెన్న వెంకటేశ్వరరావుతదితరులు ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మెంటా సాంబశివరావు,కోశాధికారి బూర్లె కిరణ్ కుమార్,సహాయ కార్యదర్శి చన్నగిరి పాపారావు,గణేష్, పంచుమర్తి పద్మావతి మరియు దేవస్థాన కమిటీ సభ్యులుపర్యవేక్షించారు.అభిషేకాధి కార్యక్రమాలను దేవస్థాన ప్రధాన అర్చకులు మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ మరియువారి కుమారుడు భాను ప్రకాష్ లు నిర్వహించారు.

# సూర్యలంక తీరం లో యాత్రికుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు, గజ ఈతగాళ్లు



బాపట్ల ,అక్టోబర్ 08 ((రాయల్ జర్నలిజం) హైదరాబాద్ కి చెందిన దయా కర్, మహేష్ లు మంగళవా రం బాపట్ల సూర్యలంక బీచ్ లో ఆహ్లాదకరంగా గడుపుతు ఉండగా ఇంతలో ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి మహేష్ సముద్రంలో కి కొట్టుకు పోతుండడంతో అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లు సముద్రంలోకి వెళ్లి యాత్రికుడి ప్రాణాలను రక్షించి ఒడ్డుకు చేర్చారు. అలల తాకిడికి కొట్టుకు పోతున్న యువకుడిని కాపాడిన పోలీస్ సిబ్బంది గజ ఈతగాళ్లు స్పందించిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు. అతని బంధువులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవిగా దర్శనం



బాపట్ల, అక్టోబర్ 08 (రాయల్ జర్నలిజం): దసరా శరన్నవరాత్రుల లో భాగంగా పట్టణంలో ని కోన ప్రభాకర్ రావు కళాక్షేత్రంలో శ్రీ లలిత త్రిపుర సుందరి పీఠం వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మీ దేవి అమ్మవారికి ఉదయం అమ్మవారికి కుంకుమార్చన,విశేష నివేదనలు అనంతరం తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. మంగళవారం సందర్భంగా కుజ గ్రహ ఆరాధన, దీపార్చన,అనంతరం మహిళలచే శ్రీ లలితా సహస్రనామ పారాయణం జరిగింది. సా 6 గం లకు కుంకుమార్చన రా 7 గం లకు తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందని పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పంగులూరి కౌండిన్య శర్మ,మల్లోలు లింగారావు వక్కలగడ్డ బాలాజీ,దర్శి ప్రశాంత్ మరియు భక్తులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# తిరుమల బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు చెన్నై గొడుగులు



అమరావతి :శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు స్వామివారికి అలంకరించేందుకు హిందూ ధర్మార్థ సమితి చెన్నై నుండి తొమ్మిది గొడుగులు, రెండు పెరుమాళ్ నామాలను ఊరేగింపుగా సోమవారం తిరుమలకు తీసుకొచ్చింది.సమితి ట్రస్టీ ఆర్.ఆర్.గోపాల్‌జీ ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులకు టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఆలయం ముందు ఈ గొడుగులను టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందించారు. నాలుగు మాడ వీధుల్లో ఊరేగించిన అనంతరం ఆలయంలోకి తీసుకెళ్లారు. గరుడసేవలో ఈ గొడుగులను అలంకరించనున్నారు.చెన్నైకి చెందిన తిరుపతి అంబ్రాలా చారిటిస్ ట్రస్టీ శ్రీ వరదరాజులు 11 గొడుగులను టీటీడీ ఈవో శ్యామలరావుకు శ్రీవారి ఆలయం వద్ద అందజేశారు.శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు సోమవారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.

**రెండు కుటుంబాల వారీగా ఆండాళ్ మరియు శిఖామణి మాలలు**

:ఆండాళ్ మాలు. షికామణి మాల అని కూడా పిలువబడే రెండు దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు.శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు.

# కస్టమర్ల నుంచి 10 వేల ఫిర్యాదులు




న్యూఢిల్లీ : ఓలా ఎలక్ట్రిక్ సంస్థకు సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) షోకాజ్ నోటీసు జారీ చేసింది. నేషనల్ కన్జ్యూమర్ హెల్ప్‌లైన్‌కు ఈ కంపెనీ స్కూటర్లకు సంబంధించి 10,000కు పైగా ఫిర్యాదులు వచ్చినట్లు సీసీపీఏ తెలిపింది.సర్వీసు లోపాలు, నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య పద్ధతులను అనుసరించడం, వినియోగదారు హక్కుల ఉల్లంఘన వంటి చర్యలకు పాల్పడుతుందని సంస్థపై ఆరోపణలు వస్తున్నాయి.ఈ కంపెనీ స్కూటర్లకు సంబంధించి నేషనల్ కన్జ్యూమర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసిన వివిధ సమస్యలు, అంశాలపై లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి సీసీపీఏ 15 రోజుల గడువు ఇచ్చింది. ఏ కంపెనీ అయినా కస్టమర్లకు సరైన సర్వీసు అందించకపోతే దానికి ఆదరణ తగ్గుతుంది. ఫలితంగా కంపెనీకి కస్టమర్లు తగ్గి రెవెన్యూ దెబ్బతింటుంది. కంపెనీలకు అతీతంగా ప్రతి సంస్థ స్పందించి కస్టమర్లకు మెరుగైన సర్వీసులు అందించాలని పలువురు కోరుతున్నారు.ఇటీవల ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవిష్ అగర్వాల్, కమెడియన్ కునాల్ కమ్రా మధ్య మాటల యుద్ధం సాగింది. సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు కామెంట్లు, ప్రతికామెంట్లతో మాటల దాడి చేసుకున్నారు. ఓలా ఎలక్ట్రిక్ సర్వీస్ సెంటర్ ముందు పోగైన వాహనాల ఫొటోను షేర్ చేస్తూ కమ్రా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టడంతో వాగ్వాదం ప్రారంభమైంది. కస్టమర్ల ఇబ్బందులను తెలియజేస్తూ కమ్రా పెట్టిన పోస్టుకు 'ఇది పెయిడ్ పోస్టు' అని అగర్వాల్ బదులివ్వడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందించారు.

# 321 కంపెనీలు.. రూ.7,108 కోట్ల పెట్టుబడులు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో 321 కంపెనీలు రాష్ట్రంలో రూ.7,108 కోట్లను పెట్టుబడులుగా పెట్టేందుకు ముందుకొచ్చినట్టు టీజీఐఐసీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.ఈ కంపెనీల ద్వారా ప్రత్యక్షంగా 25,277 మంది తెలంగాణ యువతకు ఉద్యోగావకాలు లభిస్తాయని ఇప్పటివరకు అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. ఆయా కంపెనీల స్థాపన కోసం టీజీఐఐసీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 566.53 ఎకరాల భూమిని కేటాయించినట్లు వివరించారు. రాష్ట్రంలో గత పది నెలల్లో కొత్త పరిశ్రమల స్థాపనలో పురోగతిపై నివేదికను సోమవారం విష్ణువర్ధన్‌రెడ్డి విడుదల చేశారు.

**గజం భూమి కూడా వృథా పోనీకుండా చర్యలు**

"ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇటీవల దావోస్, అమెరికా, దక్షిణ కొరియాలో చేపట్టిన పర్యటనలతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. ఇరువురు నేతలూ తమ పర్యటనలో వివిధ కంపెనీలతో విస్తృతంగా జరిపిన చర్చల ఫలితంగా అనేక సంస్థలు రాష్ట్రంలో తమ కంపెనీలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చాయి. పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన కంపెనీలతో పరిశ్రమల శాఖ నిరంతరం సంప్రదింపులు జరుపుతూ.. వారికి అవసరమైన భూమిని సమకూర్చే ప్రయత్నం చేస్తోంది. తద్వారా కంపెనీలు తీసుకొచ్చే క్రతువులో కీలక భూమిక పోషిస్తోంది. టీజీఐఐసీ ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపన, అనుమతుల ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే ప్రతి సంస్థకూ టీజీఐఐసీ అండగా ఉంటోంది. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే కంపెనీల పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం.. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల పాలసీలకు అనుగుణంగా ఉన్న కంపెనీలకు ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. కంపెనీలకు అందించే ప్రతి గజం భూమి సద్వినియోగం అయ్యేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాం" అని విష్ణువర్ధన్ రెడ్డి ఆ నివేదికలో పేర్కొన్నారు. గత నెలలో పరిశ్రమలకు చేసిన కొన్ని భూకేటాయింపుల వివరాలను వెల్లడించారు. 'గతనెలలోనే తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, స్టేట్ లెవెల్ ల్యాండ్ అలాట్‌మెంట్ కమిటీకి వచ్చిన భూకేటాయింపుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం 70 కంపెనీలు భూకేటాయింపులకు అర్హమైనవి టీజీఐఐసీ గుర్తించింది. వాటికి సంబంధించిన భూకేటాయింపులు ఉత్తర్వులు జారీచేసింది. తద్వారా రూ.1,721 కోట్ల పెట్టుబడులు, 7,543 మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయి' అని వివరించారు.

**భూకేటాయింపులు జరిగిన ముఖ్యమైన కంపెనీల వివరాలిలా..**

ఇండోనేసియాకు చెందిన మయూర ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ తయారీ పరిశ్రమ నెలకొల్పేందుకు రూ.158.80 కోట్ల పెట్టుబడి. 866 మందికి ఉపాధి.లోహం మెటీరియల్స్ ప్రై.లి.(లిథియం అయాన్ బ్యాటరీ తయారీ పరిశ్రమ) రూ.502 కోట్ల పెట్టుబడులు. 414 మందికి ఉద్యోగాలు.అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ రూ.125.04 కోట్ల పెట్టుబడులు. 142 మందికి ఉద్యోగావకాశాలు.జయదుర్గ హోమ్ డెకర్స్ రూ.114.12 కోట్ల పెట్టుబడులు. 950 మందికి ఉద్యోగాలు.డ్రోగో డ్రోన్స్ ప్రై.లి రూ.34.63 కోట్ల పెట్టుబడులు. 300 మందికి ఉద్యోగావకాశాలు.

# రాజస్థాన్‌లో తప్పిన మరో రైలు ప్రమాదం... రైల్వేట్రాక్‌పై తొలగించిన ఫిష్ ప్లేట్లు..




న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో మరో రైలు ప్రమాదం తప్పింది. రాష్ట్రంలోని బికనెర్ అర్బన్ ప్రాంతంలో చౌకుంతి ఓవర్‌బ్రిడ్జి కింద నున్న రైల్వే ట్రాక్‌పై ఫిష్ ప్లేట్లు తొలగించి ఉన్నాయి.ఈ విషయాన్ని గమనించిన స్థానికులకు అక్కడే ఉన్న అధికారులకు సమాచారం చేరవేశారు. దాంతో అధికారులు సకాలంలో రైల్వే ట్రాక్‌దగ్గరికి చేరుకున్నారు. అప్పటికిప్పుడు ఫిష్ ప్లేట్లను గట్టిగా బిగించి ట్రాక్‌పై ఎలాంటి ప్రమాదాలు జరగక్కుండా చర్యలు చేపట్టారు.ఇటీవలే తరుచుగా రైలు ప్రమాదాలు జరిపించేందుకు అనేక ప్రయత్నాలే జరుగుతున్నాయి. ఇదే తరహా ఘటన తాజాగా రాజస్థాన్ లోని బికనెర్‌లో వెలుగుచూసింది. కొందరు గుర్తుతెలియని దుండగులు రైలు పట్టాలపై ఫిష్‌ప్లేట్లు తొలగించడాన్ని స్థానికులు గుర్తించారు. దాంతో అక్కడే ఉన్న అధికారులకు ఆ సమాచారన్ని చేరవేశారు. దాంతో అధికారులు సకాలంలో రైల్వే ట్రాక్ దగ్గరికి వచ్చి పొంచి ఉన్న ప్రమాదం బారి నుంచి తప్పించారు.

**రైల్వే ట్రాక్‌పై ఫిష్ ప్లేట్లు..**


బికనెర్ అర్బన్ ప్రాంతంలోని చౌకుంతి ఓవర్‌బ్రిడ్జి కింద నున్న రైల్వే ట్రాక్‌పై కొందరు గుర్తుతెలియని యువకులు ఫిష్ ప్లేట్లను తొలగిస్తుండగా స్థానికులు గమనించి గట్టిగా కేకలు వేయడంతో వారు పారిపోయినట్టు స్థానికులు వివరించారు. ఆ తర్వాత రైల్వే అధికారులు, ఆర్‌పీఎఫ్‌కు సమాచారం అందించడంతో వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే రైల్వే వర్క్‌షాప్ సిబ్బంది అప్పటికిప్పుడు ఫిష్ ప్లేట్లను గట్టిగా బిగించి ట్రాక్‌పై ఎలాంటి ప్రమాదాలు జరక్కుండా చర్యలు చేపట్టారు. అయితే, రైల్వే ట్రాక్‌పై షిఫ్ ప్లేట్లు తొలగించిన అగంతకులను ఇంతవరకూ గుర్తించలేదు. ఇది ఎలాంటి కుట్ర కాదని, సమీపంలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన కొందరు యువకులు చేసిన పనిగా అనుమానిస్తున్నట్లు రైల్వే అధికారులు వివరించారు.

# వాలంటీర్ల వేతనాలు, కొనసాగింపు పై ప్రభుత్వం తాజా కండీషన్స్..!




అమరావతి : వాలంటీర్ల కొనసాగింపు పై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది .గత మంత్రివర్గ సమావేశంలోనే వాలంటీర్ల పైన చర్చకు వచ్చింది. ముఖ్యమంత్రి పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.సచివాలయాల్లో వాలంటీర్ల సేవల కొనసాగింపుతో పాటుగా..ఎంత మంది అవసరం అవుతారనే లెక్కలను అధికారులను సిద్దం చేసారు. జీతాల చెల్లింపు పైన నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నెల 10న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోద ముద్ర వేయనున్నారు.ఏపీలో వాలంటీర్ల సేవలు..వేతనాలపై పై ప్రభుత్వం తాజాగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల సేవలను కొనసాగిస్తూనే..వారికి ఇచ్చే వేతనం రూ 10 వేలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అయితే, వాలంటీర్ల కొనసాగింపు విధి విధానాలు ఇప్పటి వరకు ప్రభుత్వం ఖరారు చేయలేదు. వాలంటీర్లకు విధులు లేక పోవటంతో నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించటం లేదు. దీంతో..తమకు హామీ ఇచ్చిన విధంగా విధులు కేటాయిస్తూనే.. వేతనాలు ఇవ్వాలని వాలంటీర్లు ఆందోళన బాట పట్టారు.అయితే, ప్రభుత్వం నుంచి మాత్రం కొనసాగుతున్న డైలమా వాలంటీర్ల సేవల కొనసాగింపు పైన అస్పష్టత కొనసాగుతోంది. ఇప్పటికే కొందరు వలంటీర్లు రాజీనామా చేయగా, ప్రభుత్వం కొనసాగిస్తుందన్న ఆశతో మిగిలినవారు కొనసాగుతున్నారు. వారికి ప్రభుత్వం ఎలాంటి జాబ్‌చార్ట్‌నూ అప్పగించలేదు. మొత్తం గ్రామ, వార్డు సచివాలయాల్లో రెండున్నర లక్షల మంది వలంటీర్లు ఉండగా, ఎన్నికల సమయంలో వారిలో సగం మంది రాజీనామా చేసినట్లు చెప్తున్నారు. దాదాపు లక్ష మందికిపైగా వాలంటీర్లు ప్రస్తుతం తిరిగి విధుల్లో చేరేందుకు సిద్దమయ్యారు. వీరి విషయంలో అధికారులు తాజాగా ఒక నివేదిక సిద్దం చేసినట్లు తెలుస్తోంది.1.26 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు ఓ వైపు పింఛన్ పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ అప్పట్లో అధికారులు అంగీకరించలేదు. దీంతో సచివాలయ ఉద్యోగులతోనే పకడ్బందీగా పింఛన్ల పంపిణీ కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఉన్న వాలంటీర్లలో విద్యార్హత ఆధారంగా వారికి విధులు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైన శాఖల్లో వారి సేవలను వినియోగించుకుంటూ హామీ ఇచ్చిన విధంగా రూ 10 వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్దమైంది. అయితే, అందరినీ కాకుండా ఎవరికి విధులు అప్పగించాలనే దాని పైన ప్రభుత్వం మార్గదర్శకాల ను సిద్దం చేస్తోంది. ఈ నెల 10న జరిగే మంత్రివర్గ సమావేశంలో వీటికి ఆమోద ముద్ర వేసి ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకోనుంది.

# తిరుమలలో నిబంధనల ఉల్లంఘన- రూ. లక్ష జరిమానా: ఆ వాహనాలు సీజ్



అమరావతి : ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నాలుగో రోజైన సోమవారం రాత్రి సర్వభూపాల వాహనంపై కాళీయ మర్ధనుడి అలంకారంలో దర్శనం ఇచ్చారు శ్రీమలయప్ప స్వామివారు.శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులను కరుణించారు.బ్రహ్మోత్సవాల్లో కీలకమైనది గరుడ సేవ. ఈ సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11 గంటల గరుడ వాహనారూఢుడై దర్శనం ఇస్తారు శ్రీమలయప్ప స్వామివారు. ఈ వైభవాన్ని తిలకించడానికి ఏపీ, తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో తిరుమలకు చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సారి ?దాదాపు రెండు లక్షల మందికి పైగా భక్తులు తిరుమలకు వస్తారని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అంచనా వేస్తోన్నారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లను పూర్తి చేశారు. దీనిపై టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు సమీక్ష నిర్వహించారు.తిరుమలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధిక ధరలకు తినుబండారాలు, కూల్‌డ్రింక్స్, ఇతర ఆహార వస్తువులను విక్రయిస్తోన్న దుకాణాలపై తిరుమల తిరుపతి దేవస్థానం రెవెన్యూ విభాగం అధికారులు కొరడా ఝుళిపించారు.నిబంధనలకు విరుద్ధంగా భక్తుల నుంచి గరిష్ఠ ధర కంటే అధికంగా కూల్‌డ్రింక్స్‌ను విక్రయిస్తోన్న దుకాణాలను సీజ్ చేశారు. వాటి యజమానులపై లక్ష రూపాయల జరిమానా విధించారు. అధిక రేట్లకు విక్రయిస్తోన్న మూడు దుకాణదారుల నుంచి జరిమానా మొత్తాన్ని వసూలు చేసి, సీజ్ చేసినట్లు వెల్లడించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేపట్టిన వాహన తనిఖీల సందర్భంగా అలిపిరి వద్ద మూడు చొప్పున టెంపోలు, జీపులను తిరుపతి జిల్లా రవాణా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, పర్మిట్ నిబంధనలను అతిక్రమించినట్లు గుర్తించిన పల వాహనాలపై తనిఖీ రసీదులు నమోదు చేశారు.మోటార్ వెహికల్ యాక్ట్‌ను ఉల్లంఘించిన వాహనాలపై చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ మోహన్, ప్రసాద్ వర్మ, స్వర్ణలత హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని తిరుమల ఘాట్ రోడ్లపై ప్రయాణించకూడదని అన్నారు.

# పక్షవాతం బాధితులకూ బ్రెయిన్ స్టిమ్యులేషన్!



అమరావతి : పక్షవాతం, మెదడుకు దెబ్బ తగలటం వల్ల బలహీనపడిన చేతికి డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్‌తో సత్వరం బలం చేకూరుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ పిట్స్‌బర్గ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు గుర్తించారు.కోతుల్లోనే కాకుండా మనుషుల్లోనూ ఇది బాగా పని చేస్తున్నట్టు పరీక్షల్లో తేలింది. ఇతర నాడీ సమస్యల్లో ఇప్పటికే బ్రెయిన్ స్టిమ్యులేషన్ విధానాన్ని వాడుతున్నారు. ఇది పక్షవాతం బాధితుల్లోనూ చలన లోపాలను సరిచేయటానికి ఉపయోగపడుతున్నట్టు తేలటం కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. చేయి చచ్చుబడితే రోజువారీ పనులు బాగా దెబ్బతింటాయి.మెదడుకు దెబ్బ తగలటం, పక్షవాతం మూలంగా చేయి కదల్చ లేనివారికి ప్రస్తుతం సమర్థ పరిష్కార మార్గాలేవీ లేవు. అందుకే మెదడును ప్రేరేపించే నాడీపరిజ్ఞానాల మీద వైద్యరంగంలో ఆసక్తి పెరుగుతోంది. దెబ్బలు, పక్షవాతానికి గురైనప్పుడు మెదడులో గాయాలవుతాయి. ఇవి కదలికలను నియంత్రించే భాగం, కండరాల మధ్య నాడీ అనుసంధానాలను అస్తవ్యస్తం చేస్తాయి.దీంతో కాళ్లూ చేతుల వంటివి పాక్షికంగా లేదా పూర్తిగా చచ్చుబడొచ్చు. ఇక్కడే డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ ప్రక్రియ ఆదుకుంటోంది. బలహీనపడినప్పటికీ ప్రస్తుతమున్న అనుసంధానాలను ప్రేరేపించటానికిది తోడ్పడుతుంది. ఈ విధానంలో శస్త్రచికిత్స చేసి, మెదడులోని ఆయా భాగాల్లో చిన్న చిన్న ఎలక్ట్రోడ్లను అమర్చుతారు.ఇవి విద్యుత్ ప్రచోదనాలను వెలువరిస్తూ దెబ్బతిన్న మెదడు పనితీరును సరిచేస్తాయి. పార్కిన్సన్స్ వంటి జబ్బుల చికిత్సలో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్‌ను చాలాకాలంగా వాడుతున్నారు. దీంతో ఎంతోమందికి కొత్త జీవితం లభిస్తోంది. దీని సురక్షత, కచ్చితత్వం విషయంలో వచ్చిన అధునాతన పురోగతి మూలంగా ఇప్పుడిది పక్షవాతం వంటి జబ్బులతో బాధపడే వారిలోనూ మెరుగైన కదలికలకు తోడ్పడేలా మారుతుండటం విశేషం.

# '800 అదనపు ఎస్పీఓ పోస్టులు ఇవ్వండి'.. కేంద్రమంత్రి అమిత్‌షాకు అనిత వినతి



విజయవాడ: ప్రత్యేక పోలీసు అధికారులకు (ఎస్పీఓ) గౌరవ వేతనం చెల్లించేందుకు కేంద్రం నుంచి రూ.25.69 కోట్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత కోరారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో వామపక్ష తీవ్రవాదంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనిత సోమవారం పాల్గొన్నారు, దీనికి మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోం మంత్రులు, ప్రధాన కార్యదర్శులు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీలు) హాజరయ్యారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదంపై పోరును ఉధృతం చేసేందుకు 800 ఎస్పీఓల పోస్టులను మంజూరు చేయాలని కేంద్ర హోంమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆమె ఐదు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (%జుా్ఖీ%) కంపెనీలను ఇతర విధులను నిర్వహించడానికి రాష్ట్రం నుండి తరలించబడ్డాయని, కంపెనీలను తిరిగి ప్రవేశపెట్టాలని ఈ సమావేశంలో ఆమె కోరారు.మొబైల్ టవర్ ప్రాజెక్ట్ ఫేజ్-2 కింద రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిన 346 మొబైల్ టవర్లలో 211 టవర్లలో పనులు కొనసాగుతున్నాయని అనిత కేంద్ర హోంమంత్రికి వివరించారు. మిగతా 53 టవర్ల పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు.ఉగ్ర ప్రభావిత ప్రాంతాల్లో 1455.23 కిలోమీటర్ల మేర రోడ్లు, వంతెనల నిర్మాణంపై కేంద్రానికి ప్రతిపాదనలు అందజేశామని అనిత తెలిపారు. "మేము త్వరలో దీనిపై అవసరమైన ఆర్డర్లను ఆశిస్తున్నాము" అని ఆమె తెలిపారు. గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రం ఏర్పాటు కోసం కొత్తవలస మండలం రెల్లిలో ఇప్పటికే 526 ఎకరాల భూమిని గుర్తించామని, ఈ ప్రాజెక్టు క్లియరెన్స్‌పై కూడా సమావేశంలో చర్చించామని ఆంధ్రా హోంమంత్రి తెలిపారు.డ్రగ్స్ అక్రమ రవాణా, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర హోంమంత్రి తెలిపారు. సామర్థ్యం పెంపుదల, ఇతర రాష్ట్రాలతో ఉమ్మడి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సహకరించా ల్సిందిగా కేంద్ర హోంమంత్రిని అభ్యర్థించామని అనిత తెలిపారు.

# Vinesh Phogat scores debut win from Julana

As per the latest information, wrestler Vinesh Phogat has emerged victorious from the Julana constituency, surging past her nearest rival Captain Yogesh Bairagi.The wrestler was eventually declared the winner as the constituency witnessed a tight fight.

Constituency details

The Julana Assembly constituency, numbered 34, is one of the key electoral battlegrounds in Haryana, part of the Jind district. This general seat is not reserved for Scheduled Castes (SCs) or Scheduled Tribes (STs) and falls within the Sonipat parliamentary segment. With the upcoming elections, Julana has emerged as a high-profile seat due to the candidacy of Olympic wrestler Vinesh Phogat.

Who are the candidates?

Vinesh Phogat is contesting on behalf of the Congress party and aims to break the party's long-standing losing streak in Julana, where Congress has secured victory only four times since 1967. Known for her athletic prowess, Phogat has also been vocal in her activism, participating in protests against former Wrestling Federation of India president Brij Bhushan Singh over allegations of sexual harassment.The Bharatiya Janata Party (BJP) has responded by fielding Captain Yogesh Bairagi, a former commercial pilot. Bairagi is the vice president of the BJP's youth wing, Bharatiya Janata Yuva Morcha (BJYM), and serves as the convener of the party's Sports cell in Haryana, adding a competitive edge to the race.The Jannayak Janata Party (JJP) is represented by Amarjeet Dhanda, who won the seat in 2019 and is looking to retain his position. The Indian National Lok Dal (INLD) has nominated Surender Lather, while the Aam Aadmi Party (AAP) has chosen Kavita Dalal, known as 'Lady Khali,' a former weightlifter-turned-wrestler, to compete in this vibrant electoral landscape.With a diverse range of candidates and a focus on sports and activism, the contest for Julana is shaping up to be an intriguing and closely watched election in Haryana.

Electoral size

The total number of electors is around 173,645, as per the available data.As per the 2011 Census, the Julana Assembly constituency has approximately 37,889 Scheduled Caste (SC) voters, constituting about 21.82% of the electorate, while there are no Scheduled Tribe (ST) voters, representing 0%. The constituency features a significant rural demographic, with around 160,170 rural voters (92.24%), compared to approximately 13,475 urban voters (7.76%). The total number of voters in Julana during the 2019 Assembly Election was 173,645. For that election, there were 199 polling booths, which increased to 200 for the upcoming 2024 Parliament Election. Voter turnout for the 2019 Parliament Election was 73.17%, while the turnout for the 2019 Assembly Election was 72.78%.

Pressing Issues

The political landscape in Haryana is shifting, as traditional voting patterns are being disrupted. Historically, Brahmins, Punjabis, and Other Backward Classes (OBCs) have leaned towards the BJP, while Jats and Scheduled Castes have favored the Congress party. However, the recent decision to replace Manohar Lal Khattar, a Punjabi Chief Minister, with Nayab Singh Saini, an OBC, marks a significant change in strategy for the BJP.This change comes on the heels of a disappointing performance in the recent Lok Sabha elections, where the BJP lost five out of the ten parliamentary seats it previously held to the Congress. Additionally, tensions have been exacerbated by a casteist remark made by a BJP member towards Selja Kumari, Congress' MP from Sirsa and a prominent Dalit leader in Haryana, further alienating potential voters.Both the BJP and Congress are also grappling with internal factionalism, which complicates their political dynamics. The regional party, Jannayak Janta Party, led by Dushyant Chautala, has played a controversial role since it supported the BJP in forming a government in 2019. Chautala's outspoken stance against the farmers' protests and his endorsement of farm laws have also drawn criticism, leading to growing discontent among various voter groups.

Who won the last election?

In the 2019 Haryana Assembly Elections, JJP candidate Amarjeet Dhanda secured victory with a significant margin of 24,193 votes, which represented 19.14% of the total votes cast. He garnered 61,942 votes, achieving a robust vote share of 49.01%. This success positioned him firmly ahead of his nearest rival.The BJP candidate, Parminder Singh Dhull, received 37,749 votes, accounting for 29.87% of the total. Congress candidate Dharmender Singh Dhull came in third with 12,440 votes, representing 9.84%. The BSP's Naresh finished fourth, attracting 4,020 votes, or 3.18%. Overall, a total of 126,107 valid votes were cast, reflecting a voter turnout of 72.78%.

# Monkey Enters Supreme Court To Steal Lunch, Curious Lawyers Film Theft



The Supreme Court of India recently played host to a cheeky monkey heist when two monkeys entered the court's halls and stole a bag. Sanjay Hegde, a senior advocate at the Supreme Court, shared a video of the mischievous burglars jumping into a packed hallway.One monkey was seen hopping onto a small shelf adjacent to a courtroom entrance, where it swiped a tote bag before hastily returning to a parapet.As the monkey went through the bag, a bunch of amused lawyers watched the commotion unfold. To the delight of others around him, the cunning primate took out a lunch box and threw the bag off the edge of the parapet. The lawyers' laughter grew louder as they recorded their furry guests' antics on camera. The video also showed the monkey struggling to open the lunchbox.The clip was shared on X on October 5. With more than 51,000 views and a flurry of humourous remarks about the incident on social media, the video quickly became viral.A user commented, "Was it carrying any brief? Because some Lawyers never pass on. They just replace their outer rendering."Another said, "Heartening to see the quality of visitors getting better for a change.""Could the visitor eventually open the tiffin box?," a user on X wrote."Are you sure? I mean, a visitor? I have trouble telling him apart from some who adorn the bench just past those doors," another remarked.Days after the Delhi High Court ordered the city's administration to address the "monkey menace" in the nation's capital, this video has gone viral.In August, monkeys attacked a lawyer as she entered the Supreme Court campus. The incident occurred when Advocate S Selvakumari was entering through Gate No G, which is next to the Supreme Court Museum. She was abruptly attacked by a group of monkeys, leaving her with a bite wound in her right thigh. Selvakumari ran to the Supreme Court's first aid facility, but it was under renovation, according to a Bar and Bench report.

# Raid on Uttarakhand Ghee company supplying 70,000 kg to Tirupati temple for prasad

Roorkee: Nationwide concerns have emerged regarding the quality of ghee supplied to Tirumala Tirupati Devasthanams, with allegations of animal fat adulteration linked to the Bhole Baba Organic Private Limited, a ghee manufacturing company in Bhagwanpur Industrial Area, Haridwar district of Uttarakhand.

On Sunday, a team from the Andhra Pradesh and Uttarakhand Food Safety Department officials conducted a raid at this ghee manufacturing company. The team collected ghee samples stored at the company and seized documents. The investigation is ongoing, and access to the company premises remains restricted.

Over 70,000 kilograms of ghee were supplied to Tirupati temple during June and July

Nationwide, there has been considerable discussion about the quality of ghee supplied to Tirumala Tirupati Devasthanams (TTD), amid allegations of animal fat adulteration. Experts have traced some of this ghee to Bhole Baba Organic Dairy Milk Private Limited in Haridwar. The Andhra Pradesh Commercial Tax Department uncovered significant irregularities and sought assistance from their counterparts in Uttarakhand. Reports reveal that over 70,000 kilograms of ghee were supplied from this factory to Tirupati Balaji Temple during June and July.

**No Ghee production was found at the factory**

During the raid on Sunday, the Food Safety Department officials did not find any employees on the factory premises and no ghee production was taking place. They seized ghee cans and wrappers, but no actual product was available. The team of the Food Safety Department has collected ghee, milk and other samples here. Senior Food Safety Officer Yogendra Pandey said, "The matter is under investigation. Samples of ghee and other items found in the company have been collected. We have been informed that till now 70 thousand kilograms of ghee has been



supplied to the temple."

**No production had taken place for the past month**

District Food Safety Officer Mahima Nand Joshi reported receiving a complaint about possible adulteration of their desi ghee. When officials inspected the factory, workers claimed that no production had taken place for the past month, and neither the manager nor the operator were available for comment. The Central Investigation Team is investigating the matter, and a notice will be sent to the factory operator regarding these findings.

# UP CM's warning after Yati Narsinghanand's objectionable remarks on Prophet Muhammad

New Delhi: Sounding a stern warning, Uttar Pradesh Chief Minister Yogi Adityanath has emphasised that any derogatory remark against saints and priests of any religion or faith were simply unacceptable and those making them will be punished.His comments come in the wake of raging row surrounding priest Yati Narsinghanand's remarks against Prophet Muhammad.Yogi Aditya nath pointed out that respect should be given to every faith and sect. He warned that any person found tampering with faith, and making derogatory remarks against any faith or sect will be brought under the purview of law and given punishment. "People of all sects, religions will have to respect each other," he underlined.The Uttar Pradesh CM said this as he was taking stock of the law and order situation with the chief secretary, DGP, and other officials in view of the approaching festive season.Adityanath



pointed out that anarchy, arson or vandalism in the name of protest will not be tolerated and those who indulged in it will face the consequences.

**Raging row over Yati Narsinghanand's 'Prophet Muhammad' comment**

Recently, Yati Narsinghanand, a Ghaziabad-based priest, triggered a controversy after he made objectionable remarks about Prophet Muhammad. Police have lodged an FIR against him. However, the priest's close associates claim that he had been detained in Ghaziabad. The UP police haven't reacted to these claims.A number of Muslim organisations and political outfits like the Samajwadi Party, the BSP, and the National Conference have raised a demand for his immediate arrest over the comments.

**Adityanath takes stock of law and order situation as festivals near**

As per news agency PTI, the UP chief minister instructed the police administration that every district and every police station must ensure that the approaching festivals are celebrated with joy and stringent action is taken against troublemakers. Adityanath also directed his officers to stay vigilant and ensure women's safety across the state. He issued orders for frequent patrolling by officials and deployment of police response vehicles in crowded areas round the clock.




## రాయల్ స్పోర్ట్స్

# క్రికెట్‌లో అరుదైన సన్నివేశం.. ఫీల్డర్ అవతారమెత్తిన కోచ్




ఐర్లాండ్, సౌతాఫ్రికా ల మధ్య సోమవారం మూడో వన్డే జరిగింది. అబుదాబి వేదికగా జరిగిన మ్యాచ్‌లో అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఫీల్డింగ్ చేయడానికి సరిపడినంతమంది ఆటగాళ్లు అందుబాటులో లేకపోవడంతో ఏకంగా కోచ్ ఫీల్డర్ అవతారమెత్తాడు. అబుదాబిలో వేడి వాతావరణం కారణంగా సౌతాఫ్రికా ఆటగాళ్లు అలసటకు గురయ్యారు. దీనికి ఆ జట్టులో పలువురు ఆటగాళ్ల గాయాలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే ఐర్లాండ్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ప్రారంభానికి ముందు ఫీల్డింగ్ చేయడానికి ఓ ఆటగాడు తక్కువయ్యాడు. దీంతో బ్యాటింగ్ కోచ్ జెపి డుమిని సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా మైదానంలో ఫీల్డింగ్ చేశాడు. షార్ట్ థర్డ్ మ్యాన్‌లో ఫీల్డింగ్ చేసిన డుమిని సూపర్‌గా డైవ్ చేసి ఓ పరుగు కాకుండా కాపాడాడు. డుమిని ఫీల్డింగ్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 2019లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన డుమిని గతేడాది సౌతాఫ్రికా బ్యాటింగ్ కోచ్‌గా నియమితుడయ్యాడు. ఈ మాజీ ఆల్‌రౌండర్.. దక్షిణాఫ్రికా తరఫున 46 టెస్టులు, 199 వన్డేలు, 81 టీ20లు ఆడాడు. ఇక, మ్యాచ్ విషయానికొస్తే.. సౌతాఫ్రికాకు ఐర్లాండ్ షాక్ ఇచ్చింది. ఏకంగా 69 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 9 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో సౌతాఫ్రికా 46.1 ఓవర్లలో 215 పరుగులకు ఆలౌటైంది. వన్డేల్లో దక్షిణాఫ్రికాపై ఐర్లాండ్‌కిది రెండో విజయం. తొలి రెండు వన్డేలు గెలిచిన సౌతాఫ్రికా 2–1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది.

# నా కుమారుడికి రూ.5 కోట్లు, పుణెలో ఫ్లాట్ ఇవ్వండి

## ఒలింపిక్ విజేత తండ్రి డిమాండ్




పారిస్ ఒలింపిక్స్ లో షూటింగ్‌లో స్వప్నిల్ కుశాలె కాంస్యపతకం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మహారాష్ట్ర యువ షూటర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రైజ్‌మనీపై అతడి తండ్రి సురేశ్‌కుశాలె తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. తన కుమారుడికి కేవలం రూ.2 కోట్ల ప్రైజ్‌మనీ మాత్రమే ఇచ్చారని, హరియాణా ప్రభుత్వం వారి అథ్లెట్లకు ఇచ్చిన మొత్తంతో పోలిస్తే చాలా తక్కువ అని వ్యాఖ్యానించారు. స్వప్నిల్‌కు రూ.5 కోట్లతో పాటు పుణెకు చెందిన బలేవాడీలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దగ్గర్లో ఓ ఫ్లాట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు కొల్హాపుర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం ప్రకారం కాంస్యపతకం సాధించిన ఒలింపిక్ విజేతకు రూ.2 కోట్ల ప్రైజ్‌మనీ దక్కుతుంది. 72 సంవత్సరాల్లో రాష్ట్రం నుంచి ఒలింపిక్ పతకం సాధించిన రెండో వ్యక్తి స్వప్నిల్ . అలాంటి పరిస్థితుల్లోను ఈతరహా విధానం ఎందుకు..? ఈ క్రీడల్లో హరియాణా నుంచి నలుగురు, మహారాష్ట్ర నుంచి ఒకరు పతకాలు సాధించారు. మన రాష్ట్రంతో పోల్చుకుంటే హరియాణా చిన్న రాష్ట్రం కానీ ప్రైజ్‌మనీ మాత్రం భారీగా ఇచ్చింది. స్టేడియం దగ్గర్లో అతడికి ఫ్లాట్ కేటాయిస్తే.. అతడు ప్రాక్టీస్‌కు వెళ్లడానికి సులభంగా ఉంటుంది. 50 మీటర్ల 3 పొజిషన్స్ రైఫిల్ షూటింగ్ ప్రాంతానికి స్వప్నిల్ పేరు పెట్టాలి" అని తెలిపారు. తొలిసారి విశ్వక్రీడల్లో పోటీపడిన ఈ మహారాష్ట్ర షూటర్ పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో కంచు పతకం సాధించాడు. ఈ విభాగంలో ఒలింపిక్ పతకం గెలిచిన భారత తొలి షూటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఫైనల్స్‌లో ఆరంభంలో తడబడినా తిరిగి పుంజుకున్న కుశాలె పోడియంపై నిలబడ్డాడు. మూడు భిన్న భంగిమల్లో 50 మీటర్ల దూరంలోని లక్ష్యానికి గురిపెట్టడాన్ని 50మీ. రైఫిల్ 3 పొజిషన్స్ అంటారు. 29 ఏళ్ల స్వప్నిల్ మహారాష్ట్రలోని కొల్హాపూర్ సమీపంలోని కంబల్వాడి గ్రామంలో సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. ఈ షూటర్ 2015 నుంచి సెంట్రల్ రైల్వేలో టికెట్ కలెక్టర్‌గా పని చేస్తున్నాడు. ఈ విజయం తర్వాత రైల్వేశాఖ అతడికి ప్రమోషన్ ఇచ్చింది.

# రోహిత్ శర్మ 2027 ప్రపంచ కప్‌లో ఆడతాడు

టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై అతడి చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. రోహిత్ 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడే అవకాశాలున్నాయని పేర్కొన్నాడు. హిట్‌మ్యాన్ ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ సాధించిన తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో టీమ్ఇండియా ఫైనల్ చేరే అవకాశముంది. ఈ టోర్నీ ఫైనల్ తర్వాత రోహిత్ వన్డేలు, టెస్టులకు వీడ్కోలు పలుకుతాడని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రోహిత్ చిన్ననాటి కోచ్ స్పందించాడు. "రోహిత్ శర్మ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తాడని నేను చెప్పడం లేదు. అయితే, అతనికి వయసు మీద పడుతున్నందున టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని అనిపిస్తోంది. వన్డే క్రికెట్‌కు పూర్తిగా ఫిట్‌గా ఉండటం కోసం అతడు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. అయితే, 2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ ఆడతాడని నేను 100 శాతం నమ్ముతున్నా. అతడు క్రికెట్ అద్భుతంగా ఆడుతున్నాడు" అని దినేశ్ తెలిపాడు. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ కుటుంబంతో కలిసి ఎంజాయ్ చేస్తున్నాడు.

# 'రేస్-4' రంగంలోకి భైరా ఎప్పటి నుంచి అంటే?



బాలీవుడ్ నుంచి 'రేస్ –4' ఉదంటూ చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. కానీ ఇంతవరకూ అధికారిక ప్రకటన లేదు. 'రేస్' ప్రాంచైజీ నుంచి రిలీజ్ అయిన మూడు భాగాలు భారీ విజయాలు అందుకున్నవే. ఈనేపథ్యంలో కొన్ని రోజులుగా 'రేస్ –4' వ్యవహారం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. రెండు భాగాలలో సైఫ్ అలీఖాన్ హీరోగా నటించాడు? మళ్లీ అతడికే నాల్గవ భాగంలో చాన్స్ ఉంటుందా? ఉండదా? అన్న దానిపై పెద్ద చర్చ సాగుతుంది. తాజాగా ఈసినిమా సైఫ్ అలీఖాన్ నే హీరోగా తీసుకుంటున్నని కన్ఫమ్ అయింది. అలాగే సినిమాని వచ్చే ఏడాది అధికారికంగా ప్రకటించబోతున్నారుట. ఈ విషయాన్నినిర్మాత రమేష్ తౌరానీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ' సైఫ్ అలీఖాన్ తిరిగి రేస్ ప్రాంచైజీలోకి రావడం చాలా సంతోషంగా ఉంది. మొదటి రెండు భాగాల్లో ఆయనే నటించి ప్రేక్షకుల్ని ఎంతగానే ఆకట్టుకున్నారు. ప్రస్తుతం దర్శకుడు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల్ని కన్ఫమ్ చేసే పనిలో ఉన్నాం. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి..అధికారికంగా అన్ని వివరాలు తెలియజేస్తాం' అన్నారు. మరి సైఫ్ అలీఖాన్కి ఇది 'దేవర' తెచ్చిన అవకాశం అనాలా? అన్నది సందేహంగా మారింది. 'దేవర' లో సైఫ్ అలీఖాన్ భైరా పాత్రలో మెప్పించిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ పాటకు ధీటుగా భైరా పాత్రని హైలైట్ చేయడంతో పాన్ ఇండియాలో సైఫ్ అలీఖనా కి ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. 'దేవర–2' లో ఆ పాత్ర మరింత సంచలనంగా ఉంటుంది. వీటన్నింటి తర్వాత 'రేస్–4' లో సైఫ్ అలీఖాన్ ఖారారు అవ్వడం ఇంట్రెస్టింగ్. ఈ నేపథ్యంలో రేస్ –4 ని పాన్ ఇండియాలో ప్లాన్ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ధైమ్ –4 కూడా రెడీ అవుతుంది. రణబీర్ కపూర్ హీరోగా దీన్ని తెరకెక్కిస్తున్నారు.

# ఎట్టకేలకు టాలీవుడ్‌లో అడుగుపెడుతున్న కన్నడ కస్తూరి!



సౌత్ హీరోయిన్ రుక్మిణి వసంత్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. 'సప్త సాగరాలు దాటి' సినిమాలో తన క్యూట్ లుక్స్, యాక్టింగ్ తో యువ హృదయాలను కొల్లగొట్టిన ఈ ముద్దుగుమ్మ.. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉంది. ఇక ఈ బ్యూటీ టాలీవుడ్ డెబ్యూ గురించి చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఎట్టకేలకు రుక్మిణి తెలుగు ఎంట్రీ ఫిక్స్ అయింది. 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టబోతోంది. నిఖిల్ సిద్దార్థ హీరోగా సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో". 'స్వామి రారా' 'కేశవ' తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో రాబోతున్న హ్యాట్రిక్ మూవీ ఇది. సైలెంట్ గా షూటింగ్ పూర్తి చేసుకొని రిలీజ్ కు రెడీ అయిపోయింది. దీనికి బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాత. ఈ సినిమాతోనే రుక్మిణి వసంత్ తెలుగు చిత్ర సీమకు పరిచయం కాబోతోంది. ఆమెతో పాటుగా 'మజిలీ' ఫేమ్ దివ్యాంశ కౌశిక్ మరో కథానాయికగా కనిపించబోతోంది. తాజాగా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' మేకర్స్ ఈ మూవీ టైటిల్ ను అనౌన్స్ చేయడంతో పాటుగా ఫస్ట్ లుక్ పోస్టర్ ను లాంచ్ చేసారు. దీనికి తెలుగు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో రుక్మిణి చాలా అందంగా కనిపించింది. ఆమెను ఎప్పుడెప్పుడు బిగ్ స్క్రీన్ మీద చూద్దామా అనే ఆసక్తిని కలిగించింది. ఈ సినిమా హిట్టయితే కచ్చితంగా అమ్మడికి టాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు వస్తాయని సినీ అభిమానులు భావిస్తున్నారు. 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమా మూడేళ్ళ క్రితమే షూటింగ్ జరుపుకున్నట్లుగా వార్తలు ఉన్నాయి. దీని ప్రకారం 'సప్త సాగరాలు దాటి' కంటే ముందు, నిఖిల్ సినిమాతోనే రుక్మిణి వసంత్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం కావాల్సింది. కానీ ఎందుకనో అప్పుడెప్పుడో రావాల్సిన ఈ సినిమా ఆలస్యమై, ఇన్నాళ్లకు థియేటర్లలోకి వస్తోంది. మరి ఈ సినిమా రుక్మిణికి ఎలాంటి విజయాన్ని అందిస్తుందో, ఆమె తెలుగులో ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో వేచి చూడాలి. ఇదిలా ఉంటే లండన్‌లోని బ్లూమ్స్‌బరీలోని రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమాటిక్ ఆర్ట్స్ లో యాక్టింగ్ కోర్స్ చేసిన రుక్మిణి వసంత్.. థియేటర్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించింది. 2019లో 'బీర్బల్ ట్రైలోజి జి కేస్ 1: ఫైండింగ్ వజ్రముని' అనే కన్నడ సినిమాతో తెరంగేట్రం చేసింది. అదే ఏడాది 'అప్ స్టార్ట్స్' అనే హిందీ చిత్రంలో కనిపించింది. ఇక 2023లో రక్షిత్ శెట్టితో కలిసి నటించిన 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇదే క్రమంలో వచ్చిన 'బాణదరియల్లి' చిత్రం ఆకట్టుకుంది. "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో" చిత్రం రాబోయే దీపావళి సందర్భంగా రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇకపోతే 'సప్త సాగరాలు దాటి' తర్వాత రుక్మిణికి తమిళ్ ఇండస్ట్రీ నుంచి ఆఫర్స్ వచ్చాయి. ఏఆర్ మురగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ నటిస్తున్న సినిమాలో హీరోయిన్ గా ఎంపికైంది. అలానే 'ఏస్' మూవీలో విజయ్ సేతుపతితో కలిసి నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటుగా 'బఘీరా', 'భైరతి రణగల్' అనే రెండు కన్నడ చిత్రాల్లో రుక్మిణి వసంత్ నటిస్తోంది.

# హీరోయిన్‌తో శ్రీనువైట్ల ఫీట్లే చేయించినట్లున్నాడు?



సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్లకు పెద్దగా పడి ఉండదు. చాలా వరకూ వాళ్ల పాత్రలు తెరపై కనిపించి వెళ్లామా? లేదా? అన్నట్లే ఉంటాయి. కొరటాల శివ సినిమాల్లో హీరోయిన్ల పాత్రకు అధికా ప్రాధా న్యత ఉంటుంది. తాజా సినిమా దేవర మినహాయిస్తే గత చిత్రాల్లో నాయికలకు మంచి ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే శ్రీనువైట్ల కూడా చాలా సినిమాల్లో హీరోయిన్ల పాత్రలకు పెద పీట వేస్తుంటారు. తాజాగా ఆయన దర్శకత్వం వహించిన విశ్వంసినిమాలో హీరోయిన్ కావ్యాథాపర్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. ఏకంగా అమ్మడిని ఔట్ పుట్ కోసం బాగానే ఇబ్బంది పెట్టినట్లు తెలుస్తోంది. వైట్ల ఆమెకి సవాల్ విసిరేక పాత్ర ఇచ్చినట్లు తెలుస్తోంది. రిలీజ్ నేపథ్యంలో కావ్యాథాపర్ తన పాత్ర విషయాలు పంచుకుంది. ఈ సినిమా షూటింగ్ ఇటలీ, మనాలీ, హిమాచల్ ప్రదేశ్ లాంటి చోట జరిగింది. కొన్నిసార్లు మైనస్ డిగ్రీల వాతావరణంలో షూటింగ్ చేసాం. చాలా ఇబ్బందిగా అనిపించింది. ఆ వెంటనే మళ్లీ అధిక ఉష్ణోగ్రతల్లోనూ షూటింగ్ నిర్వహించాం. అలా కూడా చాలా అసౌకర్యంగా పీలయ్యాం. కొన్నిసార్లు కొండ పర్వాతాలు ఎక్కాల్సి వచ్చింది. ఇలా సినిమా కోసం చాలా కష్టపడ్డాం. షూటింగ్ సమయంలో చాలా సవాల్ గా అనిపించింది. శారీరకంగా బాగా కష్టపడాల్సి వచ్చింది. ఈ సినిమా చేసిన తర్వాత నాకో నమ్మకం కలిగింది. తదుపరి ఎలాంటి కష్టమైన పాత్ర అయినా ధైర్యంగా చేయోచ్చు అని అర్దమైంది. ఈ సినిమా షూటింగ్ గొప్ప అనుభూతిని పంచిందిఅని తెలిపింది. ఈ అమ్మడు డబుల్ ఇస్మార్ట్ తో టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. తొలి సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు. విశ్వంఅమ్మడికి రెండవ సినిమా.

## రాయల్ సినిమా

# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కి పూనకాలొచ్చే అప్డేట్



'దేవర' సినిమాకి పబ్లిక్ నుంచి వస్తోన్న రెస్పాన్స్ చూస్తుంటే యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేసుకునే రేంజ్ సక్సెస్ ని కొరటాల ఇచ్చేలా కనిపిస్తున్నాడు. లాంగ్ రన్ లో ఈ మూవీ ఏ స్థాయిలో కలెక్షన్స్ అందుకుంటుంది అనేది చెప్పలేం కాని దసరా హాలిడేస్ ని మాత్రం కరెక్ట్ గా యూజ్ చేసుకుంటుంది. సినిమాకి మిక్స్ రివ్యూలు వచ్చిన కలెక్షన్స్ మాత్రం తగ్గడం లేదు. 10 రోజుల్లోనే ఏకంగా 466 కోట్ల కలెక్షన్స్ ని 'దేవర' మూవీ వసూళ్లు చేసిందని మేకర్స్ ప్రకటించారు. 'దేవర 2' మూవీ మొదటి సినిమాకి రెట్టింపు కలెక్షన్స్ వసూళ్లు చేయడం గ్యారెంటీ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుందనేది క్లారిటీ లేదు. ఇదిలా ఉంటే ఇప్పటికే 'దేవర' మూవీ సక్సెస్ మీట్ ని మేకర్స్ నిర్వహించారు. కొరటాల శివ కూడా ఈ సినిమాకి వస్తోన్న ఆదరణపై చాలా హ్యాపీగా ఉన్నారు. ఇంత వరకు ఎన్ని సక్సెస్ లు చూసిన 'దేవర' మాత్రం నాకు చాలా స్పెషల్ అంటూ చెప్పారు. దీనిని బట్టి ఈ సినిమాపై కొరటాల శివ ఎంత నమ్మకం పెట్టుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే 'దేవర 2' పైన కొరటాల శివ ఇంటరెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ మూవీ నా లైఫ్ లోనే హై లెవల్ ఎపిసోడ్స్ ని డిజైన్ చేసినట్లు చెప్పారు. అలాగే 'దేవర' కంటే పెద్దగా మరింత పవర్ ఫుల్ యాక్షన్ ఎలివేషన్స్ సన్నివేశాలతో 'దేవర 2' ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు మీరు చూసింది 10 శాతం స్టోరీ మాత్రమే. మిగిలిన 90 శాతం కథ 'దేవర పార్ట్ 2' ఉంటుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కొరటాల శివ మొదటి పార్ట్ లో క్యారెక్టర్స్, స్టోరీ వరల్డ్ బిల్డింగ్ వరకు మాత్రమే చెప్పారనే మాట వినిపిస్తోంది. దేవర 2లోనే అసలైన కథని, ప్రేక్షకులు థ్రిల్ ఫీల్ అయ్యే ఎలిమెంట్స్ అన్ని కూడా పెట్టి ఉంటాడని ఫ్యాన్స్ భావిస్తున్నారు. దీంతో పార్ట్ 2పైన ఎక్స్ పెక్టేషన్స్ పెరిగిపోయాయి. దేవర 1 సినిమాపై కొరటాల క్రియేట్ చేసిన హైప్ కారణంగా ఆడియన్స్ భారీగా ఎక్స్ పెక్ట్ చేశారు. అయితే ఆ ఎక్స్ పెక్టేషన్స్ ని కొరటాల రీచ్ కాలేకపోయాడనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాత్రం దేవర క్యారెక్టర్ కి స్ట్రాంగ్ గా కనెక్ట్ అయిపోయారు. ఇప్పుడు 'దేవర 2' పైన కూడా కొరటాల శివ ఎక్స్ పెక్టేషన్స్ విపరీతంగా పెంచేస్తున్నారు. ఫ్యాన్స్ అయితే అప్పుడే వెయ్యి కోట్ల కలెక్షన్స్ లెక్కలేసుకుంటున్నారు. మరి పార్ట్ 2తో కొరటాల శివ అంచనాలని అందుకుంటాడా అనేది ఆసక్తికరంగా మారింది. వచ్చే ఏడాదిలో 'దేవర 2' పెండింగ్ షూట్ స్టార్ట్ చేసే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది.

# గాజులు కాదు గవ్వలు.. త్రిప్తి స్టన్నింగ్ ఎలివేషన్

యానిమల్ చిత్రంలో అద్భుత నటనతో యువ హృదయాలను దోచుకుంది త్రిప్తి దిమ్రీ. సందీప్ వంగా ఈ అమ్మడిని తెరపై చూపించిన విధానం ఒక కిక్కు. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ తో త్రిప్తి ఫేట్ అమాంతం మారిపోయింది. ఒక్కో ప్రాజెక్ట్ కోసం కోట్లాది రూపాయల పారితోషికాన్ని ఈ బ్యూటీ అందుకుంటోంది. ఇప్పటికిప్పుడు ఆషిఖీ 3 , ధడక్ 2 సహా పలు సీక్వెల్ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు స్టార్ హీరోల సినిమాల్లోను ఐటమ్ నంబర్లకు సంతకాలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ప్రకటనల ద్వారాను త్రిప్తి బాగానే ఆర్జిస్తోంది. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్ కి నిరంతర ట్రీట్ ని అందిస్తోంది. త్రిప్తి తాజా ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అందమైన డిజైనర్ పరికిణీ.. దానికి కాంబినేషన్ గా క్రీమ్ కలర్ బ్లౌజ్ లో త్రిప్తి రియల్ స్టన్నర్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా త్రిప్తి జడలు హెయిర్ కట్.. దానికి కాంబినేషన్‌గా చేతులకు బరువైన డిజైనర్ గాజులు, కంకణాలతో తన లుక్ ని మరింతగా ఎలివేట్ చేసాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. త్రిప్తి స్టన్నింగ్ లుక్ కి యువతరం ఫిదా అయిపోతోంది. బ్యూటిఫుల్.. లవ్ లీ అంటూ హార్ట్ ఈమోజీలను అభిమానులు షేర్ చేస్తున్నారు. త్రిప్తి నటించిన పలు చిత్రాలు విడుదల కావాల్సి ఉంది. తన సహనటుడు రాజ్‌కుమార్ రావుతో కలిసి విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియోను ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం 90ల నాటి కొత్తగా పెళ్లయిన జంట పోగొట్టుకున్న సెలి టేప్ గురించిన కామెడీ. టైటిల్ జంటగా రాజ్‌కుమార్ – త్రిప్తి లతో పాటు ఈ చిత్రంలో మల్లికా షెరావత్, విజయ్ రాజ్, రాకేష్ బేడి, అర్చన పురాణ్ సింగ్, టికు తల్సానియా, ముఖేష్ తివారీ కూడా నటించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com